News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :207 | ఖమ్మం | బుధవారం, సెప్టెంబర్ 1, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# హస్తంలో హై టెన్షన్!

- తెలంగాణలో హాట్‌టాపిక్‌గా మారిన ఢిల్లీ పరిణామాలు
- మంత్రులంతా ఢిల్లీ బాట పట్టడంతో వేడెక్కిన రాజకీయాలు...
- నేతలు ,మంత్రులు, ముఖ్యమంత్రులు ఢిల్లీ బాట పట్టడం చరిత్రలో తొలి సారి..
- మంత్రివర్గ విస్తరణ జరుగుతుందా...?
- రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి బెర్తు ఖాయమైందా...!!



హైదరాబాద్

ఒక్కసారిగా తెలంగాణ కాంగ్రెస్ నేతలు హస్తినా బాట పట్టడం తో ఢిల్లీలో ఇంకా ఏమైనా పరిణామాలు చోటు చేసుకుంటున్నాయా అన్న గందరగోళం తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ఎక్కడ చూసినా చర్చనీయాంశంగా మారింది. మరికొంతమంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అధిష్టానం ఉద్వాసన పలికి సీనియర్ నేతలకు అవకాశం కలగనిందని.. మరి కొంతమంది కొండ సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించలని యోచిస్తున్నారని వీరిని అందుకే ఢిల్లీకి ఆహ్వానించినట్లు కాంగ్రెస్ వర్గాల్లో కొందరు వెల్లడిస్తున్నారు. అందువల్లనే పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్, బట్టి విక్రమార్క, ఉత్తంకుమార్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తోపాటు మంత్రి వర్గాన్ని సీనియర్ నేతలని తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ఉన్న వివరాలు 2లో..



## భారత జీడీపీ వృద్ధిపై ప్రధాని మోదీ హర్షం

- రాహుల్ గాంధీకి పరోక్షంగా చురకలు
- ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రధాని మోదీ వీడియో సందేశం
- రాహుల్ గాంధీకి పరోక్ష చురకలు
- విపక్షాల అసత్య ప్రచారాలకు జీడీపీ లెక్కలే సమాధానమన్న మోదీ

## బీజేపీ నాయకుల అరెస్టులు
# అప్రజాస్వామికం

- తెలంగాణలో బీజేపీ నాయకులు, కార్యకర్తల అరెస్టులపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం
- నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం కాలరాస్తోంది
- నల్గొండకు బాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, ఎమ్మెల్యేలు, ఇతర నేతలను గృహ నిర్బంధంలో ఉంచడం అప్రజాస్వామికం
- ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి నిరసన తెలిపేందుకు, తమ అభిప్రాయాలను వ్యక్తం చేసేందుకు హక్కు ఉంటుంది
- ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా, ప్రశ్నలు అడిగిన వారినే అరెస్టు చేస్తున్నారు

హైదరాబాద్

బీజేపీ కార్యకర్తల అరెస్ట్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి నిరసన తెలిపేందుకు, తమ అభిప్రాయాలను వ్యక్తం చేసేందుకు హక్కు ఉంటుందని, కానీ తెలంగాణలో ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తూ, వైఫల్యాలను ప్రశ్నించినందుకు, జవాబుదారీతనం కోరినందుకు ప్రతిపక్ష నాయకులను నిర్బంధిస్తున్నారంటూ కేంద్ర మంత్రి మండిపడ్డారు. బాధితులను పరామర్శించడానికి నల్గొండకు వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు, ఎమ్మెల్యేలు, ఇతర సీనియర్ బీజేపీ నాయకులను గృహ వివరాలు 2లో..





## ఎన్‌పీఎస్‌లో భారీ మార్పులు

- 5 కొత్త కేటగిరీలు.. అక్టోబర్ 1 నుంచి రూ.200 ఛార్జీ!
- ఎన్‌పీఎస్ పథకాలకు కొత్త వర్గీకరణ విధానం
- ఈక్విటీ ఆధారంగా ఐదు కేటగిరీలు
- అక్టోబర్ 1 నుంచి రూ.200 చేరిక ఛార్జీ
- రూ.50 చొప్పున నాలుగు విడతల్లో వసూలు

# ధౌజండ్‌వాలా



- వెయ్యి కౌంట్ దాటిన రేవంత్!
- గాంధీభవన్‌లో సంబురం..
- అపోజిషన్‌లో గరంగరం
- తెలంగాణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకుంది.
- కాంగ్రెస్ సంబరాలు నిర్వహిస్తుండగా, బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలపై తీవ్ర విమర్శలు చేస్తున్నాయి.
- ఆరు గ్యారంటీలు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఉద్యోగాల భర్తీ వంటి అంశాలపై అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం మొదలైంది.

హైదరాబాద్

రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా పవర్‌ఫుల్ ట్రంప్‌కార్డ్ చేతిలో ఉంది. రాష్ట్రం విడిపోయేటప్పుడు పవర్లో ఉన్న పార్టీగా మరో మేజర్ ఎడ్వాంటేజ్ కూడా ఉంది. కానీ, కొత్త రాష్ట్రంగా ఏర్పడ్డ తర్వాత రెండుసార్లు అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయి.. అపోజిషన్‌కే పరిమితమైంది. అందుకే, థర్డ్ టైమ్ జరిగిన పోరులో జనామోదం పొంది థంపింగ్ విక్టరీ కొట్టి, ఆ కిక్కును ఫుల్‌టుఫుల్ ఎంజాయ్ చేసింది తెలంగాణలో హస్తం పార్టీ. అందుకే, రేవంత్ పాలనకు వందరోజులు పూర్తయినప్పుడు, ఏడాది కంప్లీట్ ఐనప్పుడు పెద్దసైజు జాతరలా ఘనంగా జరిగాయి సెలబ్రేషన్స్. విమర్శలొచ్చినా వెనక్కు చూడకుండా ముందుకే ఉరికారు సీఎం రేవంత్‌రెడ్డి. కట్‌చేస్తే, ఇప్పుడు వెయ్యిరోజుల మైల్‌స్టోన్‌ని టచ్ చేశారు. వివరాలు 2లో..

## 'శుద్ధీకరణ' పేరుతో సామాజిక అవమానం




- ప్రశ్నిస్తే ఎఫ్ఐఆర్‌లతో రాజకీయ ప్రతీకారం
- ఖర్గే నిలిచిన వేదికను 'శుద్ధి' చేయడం దళిత ఆత్మగౌరవంపై దాడి
- అంటరానితనాన్ని ప్రశ్నించిన రాహుల్‌పై కేసులా?.. ఇదెక్కడి న్యాయం?:
- ఎన్ని ఎఫ్ఐఆర్‌లు పెట్టినా సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పోరాటాన్ని ఆపలేరు
- మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్

దేశ రాజకీయాల్లో ప్రస్తుతం జరుగుతున్నది కేవలం కాంగ్రెస్- బీజేపీల మధ్య అధికార పోరాటం కాదని, రాజ్యాంగం ప్రసాదించిన సమానత్వానికి సామాజిక వివక్షకు మధ్య, ప్రజాస్వామ్య ప్రశ్నకు అధికార దమనానికి మధ్య జరుగుతున్న సైద్ధాంతిక సంఘర్షణ అని తెలంగాణ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రంగా వ్యాఖ్యానించారు. ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీ రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రసంగించిన వేదికపై అనంతరం నిర్వహించిన 'శుద్ధీకరణ' కార్యక్రమాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. దేశంలోని అత్యున్నత దళిత వివరాలు 2లో..



## విద్యార్థులపై ఎఫ్ఐఆర్‌లు ఉపసంహరణ

- కఠిన చర్యలు ఉండవు : జేపీ నడ్డా
- సీజేపీ ఆధ్వర్యంలో జరిగిన నిరసనలకు సంబంధించిన కేసులపై కేంద్రం కీలక ప్రకటన
- ఢిల్లీలో నమోదైన అన్ని కేసులను వెనక్కి తీసుకుంటామని నడ్డా వెల్లడి

## సుప్రీంకోర్టు కీలక నిర్ణయం

- నీట్ పేపర్ లీకేజీ ఆందోళనకారులపై ఎఫ్ఐఆర్‌లు ఎత్తివేత..
- ఢిల్లీతోపాటు దేశవ్యాప్తంగా జరిగిన ఆందోళనలో పాల్గొన్నవారిపై నమోదైన ఎఫ్ఐఆర్‌లు రద్దు
- రాజ్యాంగంలోని ఆర్టికల్ 142ను ఉపయోగించి కోర్టు ఈ నిర్ణయం
- ఆందోళనల్లో పాల్గొన్న యువత, విద్యార్థులకు భారీ ఊరట
- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని బెంచ్ ఈ తీర్పు వెల్లడి



# బీజేపీ నాయకుల అరెస్టులు అప్రజాస్వామికం

-మొదటిపేజీ తరువాయి

నిర్బంధంలో ఉంచడం అత్యంత శోచనీయమని అన్నారు. కేవలం బాధితులను పరామర్శించడానికి వెళ్లినందుకే బీజేపీ నాయకులను గృహ నిర్బంధంలో ఉంచాలా? వారిని ప్రజలను కలవకుండా అడ్డుకుంటున్నారా? అని ప్రశ్నించారు. ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా, ప్రశ్నలు అడిగిన వారినే అరెస్టు చేస్తున్నారు, ప్రజల సమస్యలను పరిష్కరించాల్సింది పోయి, ప్రతిపక్షాల గొంతును అణచివేయడానికి పోలీసులను వాడుకుంటున్నారని మండిపడ్డారు. నల్గొండలో బీజేపీ జిల్లా అధ్యక్షుడి నివాసంపై దాడి జరిగినప్పుడు, బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై జరిగిన దాడిలో యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నప్పుడు, బాధ్యులపై చర్యలు ఎందుకు తీసుకోలేదని కిషన్ రెడ్డి అన్నారు. బాధితులను పరామర్శించడానికి వెళ్లిన బీజేపీ నాయకులను అరెస్టు చేస్తూ, దాడులు చేసిన వారిని స్వేచ్ఛగా వదిలేయడం ఏం న్యాయమని విమర్శించారు.



తెలంగాణ ప్రజలు రాజకీయంగా చైతన్యవంతులు. దాడులు ఎవరు చేశారో, బాధితులు ఎవరో, అధికారాన్ని ఎవరు దుర్వినియోగం చేస్తున్నారో వారికి బాగా తెలుసని, తెలంగాణ తన చరిత్రలో ఎన్నో ప్రజా ఉద్యమాలకు సాక్ష్యంగా నిలిచిందని పేర్కొన్నారు. ఎల్లప్పుడూ ప్రజల హక్కుల కోసం నిలబడిన ఈ గడ్డపై అక్రమ అరెస్టుల ద్వారా ప్రశ్నించే గొంతులను అణచివేయలేరని తెలిపారు. బీజేపీ నాయకులను ఎన్నిసార్లు అరెస్టు చేసినా, నిర్బంధంలో ఉంచినా, ప్రజల కోసం మా పోరాటం ఆగదని, ప్రజలకు సంబంధించిన సమస్యలను లేవనెత్తడం, అన్యాయాన్ని బహిర్గతం చేయడం, బాధితులకు అండగా నిలబడటం తమ బాధ్యత అని అన్నారు. పోలీసులను ఉపయోగించి ప్రతిపక్షాల గొంతు నొక్కేయగలమని ప్రభుత్వం భావిస్తే, అది తీవ్రంగా పొరబడుతున్నట్లే. అధికారం ఎప్పటికీ శాశ్వతం కాదు. ప్రజాస్వామ్యంలో అంతిమ నిర్ణయాధికారులు ప్రజలే. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి, ప్రజల హక్కులను కాపాడటానికి, బాధితులకు అండగా నిలబడటానికి బీజేపీ తన పోరాటాన్ని కొనసాగిస్తుందని, ఎంతటి నిర్బంధం లేదా అణచివేత కూడా ప్రజల కోసం మా పోరాటాన్ని ఆపలేవు అంటూ కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.

## గత ఎన్నికల్లో పోలైన ఓట్ల కంటే

# ఇప్పుడు తొలగించినవే ఎక్కువ!

రాష్ట్రంలో చేపట్టిన ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా రూపొందించిన ఓటర్ల తొలగింపు జాబితాలోని గణాంకాలను నియోజకవర్గాల వారీగా పరిశీలిస్తే ఆసక్తికరమైన విషయాలు వెల్లడవుతున్నాయి. హైదరాబాద్ మహానగర పరిధిలో ప్రధానంగా మలక్‌పేట, యాకుత్‌పురా నియోజకవర్గాల్లో తొలగింపునకు గుర్తించిన (అనర్హులుగా భావించిన) వ్యక్తుల సంఖ్య 2023 అసెంబ్లీ ఎన్నికల్లో వాస్తవంగా నమోదైన ఓట్ల సంఖ్య కంటే ఎక్కువగా ఉంది. గ్రేటర్ పరిధిలోని 15 నియోజకవర్గాల్లో చివరి అసెంబ్లీ ఎన్నికల సమయంలో 21,72,111 ఓట్లు పోల్ కాగా, ముసాయిదా తొలగింపు జాబితాలో 19,41,444 మంది వ్యక్తుల పేర్లను చేర్చారు.

**మలక్‌పేటలో ఇదీ పరిస్థితి**

2026 జూన్ నాటికి మలక్ పేటలో మొత్తం 3,30,191 మంది ఓటర్లు ఉన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 1,31,354 ఓట్లు, 2024 లోక్‌సభ ఎన్నికల్లో 1,35,807 ఓట్లు నమోదైనప్పటికీ ఎన్నికల సంఘం ఇప్పుడు ఈ నియోజకవర్గానికి సంబంధించి ఏకంగా 1,47,799 పేర్లను తొలగింపు జాబితాలో చేర్చింది. అంటే సుమారు 44.76 శాతం మంది ఓటర్ల పేర్లు ఈ కేటగిరీలోకి చేరాయి.

యాకుత్?పురాలో గమనిస్తే : 3,74,948 మంది నమోదిత ఓటర్లు ఉన్న యాకుత్‌పురా నియోజకవర్గంలో కూడా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. అక్కడ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 1,39,990 ఓట్లు, పార్లమెంట్ శాసన నియోజకవర్గ ఎన్నికల్లో 1,56,341 ఓట్లు పోలైనప్పటికీ 1,54,982 మంది ఓటర్ల పేర్లను తొలగింపు జాబితాలో చేర్చారు. ఈ రెండు నియోజకవర్గాల్లోనూ ప్రతి పది మంది ఓటర్లలో నలుగురి కంటే ఎక్కువ మంది పేర్లు తొలగింపు జాబితాలో ఉండటం గమనార్హం.

ఓటింగ్ శాతంపై ప్రభావం చూపొచ్చు : గత ఎన్నికల్లో పోలైన ఓట్ల సంఖ్య కంటే అధికంగా ఆయా నియోజకవర్గాల్లో



అందుబాటులో లేనివారు, వేరే ప్రాంతాల్లో నివాసం ఉంటున్నవారు, మరణించిన లేదా ఆచూకీ లేని ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లయితే, ఇది గత ఎన్నికల్లో నమోదైన ఓటర్ల సంఖ్యతో పోల్చితే ఓటింగ్ శాతంపై ప్రభావం చూపే అవకాశం ఉంది. సాధారణంగా తక్కువ ఓటింగ్ శాతం నమోదయ్యే హైదరాబాద్ నియోజకవర్గాల్లోనే సర్? ద్వారా ఇలా పెద్ద సంఖ్యలో ఓటర్ల పేర్లను తొలగింపులు కనిపిస్తున్నాయి. 2023లో తక్కువ పోలింగ్ నమోదైన నియోజకవర్గాల జాబితాలో మలక్‌పేట్, యాకుత్‌పురా కూడా ఉన్నాయి.

**పేర్లు తొలగిపోయినట్లు తేల్చడం సరికాదు**

తొలగింపు ముసాయిదా జాబితాను సిద్ధం చేసేందుకు పోలింగ్ బూత్ స్థాయి అధికారులు(బీఎల్వోలు) గైర్హాజరైన, నివాసం మార్చుకున్న లేదా మరణించిన ఓటర్లకు సంబంధించిన వాదనలు, అభ్యంతరాలను సేకరించడానికి ఇంటింటికీ వెళ్లి పరిశీలన చేస్తున్నారు. అదే సమయంలో అధికారిక నోటీసులను కూడా జారీ చేస్తున్నారు. తొలగింపు ముసాయిదా జాబితాలో ఉన్న ప్రతి ఒక్కరినీ తుది ఓటర్ల జాబితా నుంచి శాశ్వతంగా తొలగిపోయినట్లు ఇప్పుడే తేల్చడం తొందరపాటు అవుతుందని రాజకీయ నాయకులు వాదిస్తున్నారు. అయితే మలక్‌పేట్, యాకుత్‌పురాలో గత రెండు ఎన్నికల్లో పోలైన ఓట్ల కంటే తొలగింపు జాబితాలోని పేర్ల సంఖ్య ఎక్కువగా ఉండటం తీవ్రంగా పరిశీలించాల్సిన విషయమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెబుతున్నారు.

# వైసీపీ తెలంగాణ నేతగా కోమటిరెడ్డి?

వైసీపీ పార్టీ ఎన్ఆర్ఐ టీమ్ ప్రతినిధులు నిర్వహించిన ప్రత్యక్ష ట్విట్టర్ స్పేస్ లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలు పూర్తిగా పక్కదారి పడుతున్నాయని, ఈ తరుణంలో మార్పు దిశగా బలమైన అడుగులు వేయాల్సిన అవసరం వచ్చిందని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణలో ప్రజలకు మేలు చేసే ఒక బలమైన రాజకీయ వేదికను పునర్నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నానని, అందుకే గత కొన్ని నెలలుగా ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను నిర్భయంగా ఖండిస్తున్నానని రాజగోపాల్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజా సంక్షేమ పంథానే తనకు ఆదర్శమని ఈ వేదికగా రాజగోపాల్ రెడ్డి చెప్పుకొచ్చారు. ప్రస్తుతం తెలంగాణలో సంక్షేమ వ్యవస్థలు దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన, విద్యా రంగానికి ఎంతో కీలకమైన ఫీ రీయింబర్స్‌మెంట్ బకాయిలను కూడా ప్రభుత్వం చెల్లించలేని దయనీయమైన పరిస్థితి నెలకొందని విమర్శించారు. రాజకీయాన్ని కేవలం వ్యాపారంగా మార్చుకుని, పైసలు సంపాదించడమే ధ్యేయంగా వచ్చిన వాళ్లు రాజకీయాల్లో శాశ్వతంగా నిలబడలేరని చెప్పుకొచ్చారు.ఒకప్పుడు నగరాలకే పరిమితమైన అవినీతి, నేడు గ్రామీణ స్థాయి వరకు పాకిందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు బంధు లాంటి పథకాల ద్వారా ప్రభుత్వం ఒక చేతితో రైతులకు ఆర్థిక సాయం అందిస్తున్నట్లు నటిస్తూనే, మరో చేతితో గల్లీ గల్లీలో ఉన్న బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు పెంచి ఆ డబ్బును ప్రజల నుంచి దారుణంగా గుంజుకుంటోందని ఆరోపించారు. ప్రభుత్వ విధానాలు ప్రజలకు సంక్షేమం అందించడానికి బదులు తీవ్ర నష్టాన్ని చేకూరుస్తున్నాయని మండిపడ్డారు.గత వైఎస్సార్ స్వర్ణయుగాన్ని మళ్లీ ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా త్వరలోనే ఒక సంచలనాత్మక నిర్ణయంతో కూడిన ప్రజా రాజకీయ కార్యాచరణను ప్రకటిస్తానని స్పష్టం చేశారు. రాజశేఖర్ రెడ్డి ఆశయాల సాధన కోసం తెలంగాణ గడ్డపై వైఎస్ఆర్‌సీపీని తిరిగి బలోపేతం చేసి, రాష్ట్ర రాజకీయ చిత్రపటంలో కచ్చితంగా విప్లవాత్మకమైన మార్పు తీసుకువస్తానని చెప్పారు. అంటే వైఎస్ఆర్‌సీపీని ఆయన తెలంగాణలో ప్రారంభించి దానికి నాయకత్వం వహించే



దిశగా ఆలోచిస్తున్నారని అనుకోవచ్చు.రాజగోపాల్ రెడ్డి రాజకీయ ప్రయాణాన్ని పరిశీలిస్తే.. ఆయన నిత్యం ఒక సొంత ఇమేజ్, అగ్రెసివ్ మార్క్ రాజకీయం కోరుకునే నాయకుడు. గతంలో కాంగ్రెస్ నుంచి బీజేపీలోకి, మళ్లీ అక్కడ నుంచి కాంగ్రెస్‌లోకి రావడం వెనుక ఆయన ఆశించిన రాజకీయ ప్రాధాన్యతే ముఖ్యం. ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రివర్గ విస్తరణ నిరంతరం ఆలస్యం కావడం, తనకు మంత్రి పదవి దక్కకపోవడం పట్ల ఆయన వర్గం తీవ్ర తీవ్ర అసంతృప్తితో ఉంది.

ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి నాయకత్వానికి పోటీగా లేదా తన ఉనికిని చాటుకునేందుకు వైఎస్సార్ భావజాలాన్ని ప్లాట్‌ఫారమ్‌గా ఎంచుకోవడం ఆయన వ్యూహంలో భాగంగా కనిపిస్తోంది. వైఎస్సార్ పేరు తెలంగాణలో ఇప్పటికీ కొంతమంది ఓటర్లలో సానుభూతిని నింపగలదని ఆయన భావిస్తున్నారు. తెలంగాణలో ఇప్పటికీ ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, రంగారెడ్డి జిల్లాల్లో వైఎస్సార్‌పై ఉన్న అభిమానం అంతరించిపోలేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లలో అసంతృప్తిగా ఉన్న ద్వితీయ శ్రేణి నేతలను, పాత వైఎస్సార్‌సీపీ క్యాడర్‌ను ఒక తాటిపైకి తెచ్చి సొంత సైన్యాన్ని నిర్మించుకోవడానికి రాజగోపాల్ రెడ్డికి ఇది ఉపయోగపడవచ్చు. ఏ నిర్ణయమైనా ధైర్యంగా తీసుకునే ఫైటింగ్ నెచర్ రాజగోపాల్ రెడ్డి సొంతం. సొంతంగా నిర్ణయాలు తీసుకోవడానికి వెనుకాడని ఆయన నైజం.. తెలంగాణలో ఒక ప్రాంతీయ ప్రత్యామ్నాయాన్ని నిర్మించడానికి కావాల్సిన ఆర్థిక, రాజకీయ సత్తాను ఇస్తుంది. ఏపీకి చెందిన వైఎస్సార్‌సీపీ జెండాతో తెలంగాణలో రాజకీయం చేయడం ఎంత ప్రమాదకరమో షర్మిల అనుభవాలు నిరూపించాయి. ఏపీ కేంద్రీకృత పార్టీగా ముద్రపడిన వైఎస్సార్‌సీపీని తెలంగాణలో రీ-ఓపెన్ చేస్తే, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు ఆయనపై ఆంధ్రా పార్టీ అనే బలమైన తెలంగాణ సెంటిమెంట్ దాడిని విసిరే అవకాశం ఉంది.ప్రస్తుతానికి రాజగోపాల్ రెడ్డి వేస్తున్న అడుగులు కాంగ్రెస్ అధిష్ఠానంపై ఒత్తిడి పెంచే వ్యూహంలో భాగమని కొందరు విశ్లేషిస్తున్నారు. ఒకవేళ కాంగ్రెస్ కేబినెట్ పదవి ఇవ్వకపోతే, ఆయన కాంగ్రెస్‌ను వీడి సొంత దారి చూసుకోవడం ఖాయం. కానీ నేరుగా వైఎస్సార్‌సీపీ జెండా పట్టుకుంటారా లేక వైఎస్సార్ పేరుతో కొత్త రాజకీయ వేదికను ఏర్పాటు చేసి వైఎస్సార్‌సీపీ మద్దతు తీసుకుంటారా అనేది వేచి చూడాలి. తెలంగాణ రాజకీయాల్లో వాక్యూమ్ ఉందనే భావనలో రాజగోపాల్ రెడ్డి ఉన్నారు. వైఎస్సార్‌సీపీ ని తెలంగాణలో పునరుద్ధరించడం అత్యంత సాహసోపేతమైన అడుగు. ఈ రిస్క్ చేసి ఆయన తెలంగాణలో కొత్త రాజకీయ సమీకరణాలకు తెరతీస్తారా లేదా మంత్రివర్గ విస్తరణ వరకు వేచి చూస్తారా అన్నదే రాబోయే రోజుల్లో తేలనుంది.

## హస్తంలో హై టెన్షన్!

-మొదటిపేజీ తరువాయి

చిక్కుముడులను, గందరగోళాన్ని, వారిలో ఉన్న మనస్పర్ధలను తొలగించేందుకే అధిష్ఠానం ఆదేశాలు జారీ చేశారని ఓ సీనియర్ కాంగ్రెస్ నేత వెల్లడించారు, ఎంతోకాలంగా మంత్రివర్గ విస్తరణ చేయాలని జాతీయ స్థాయి నాయకత్వం యోచిస్తుంది ఈ తరుణంలో కూడా కాంగ్రెస్ నేతలని పిలిచి ఉండవచ్చని మరో నాయకుడు తన అభిప్రాయాన్ని వెల్లడించారు. అందువల్లనే

తెలంగాణ కాంగ్రెస్‌లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఒకేరోజు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు పలువురు మంత్రులు, కాంగ్రెస్ నేతలు ఢిల్లీ బాట పట్టడంతో రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ మొదలైంది. కేంద్రమంత్రులు, కాంగ్రెస్ అగ్రనేతలతో భేటీల నేపథ్యంలో పాలనాపరమైన అంశాలతో పాటు పార్టీ వ్యవహారాలపై కూడా చర్చలు జరిగే అవకాశం ఉంది.

**ఢిల్లీలో తెలంగాణ కాంగ్రెస్.. ఒకేరోజు హస్తినబాట పట్టిన కీలక నేతలు**

తెలంగాణ కాంగ్రెస్ , కేరాఫ్ ఢిల్లీ. హస్తం పార్టీ కీలక నేతలంతా హస్తిన బాట పట్టడంతో.. అసలు ఏం జరుగుతోందన్న చర్చ జోరందుకుంది. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. పలువురు కేంద్రమంత్రులతోనూ భేటీ అయ్యే అవకాశం ఉంది. అదే సమయంలో కాంగ్రెస్ అగ్రనేతలతో కూడా రేవంత్ రెడ్డి భేటీ అయ్యే అవకాశం ఉండడం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది.

ఇక ఇదే సమయంలో మంత్రి కొండా సురేఖ కూడా ఢిల్లీ చేరుకున్నారు. సురేఖ వెళ్లిన ఫ్లైట్‌లోనే మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి కూడా ఢిల్లీ వెళ్లడం ఆసక్తి రేపుతోంది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో భేటీ కానున్నారు కొండా సురేఖ. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అపాయింట్‌మెంట్ కూడా కోరారు సురేఖ. ముఖ్యమంత్రితోపాటు పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ ఇప్పటికే ఢిల్లీలో ఉండగా మంత్రులు తుమ్మల, సీతక్క కూడా వరుసగా ఢిల్లీ చేరుకుంటున్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కూడా బుధవారం ఢిల్లీ చేరుకుంటారు. కొందరు మంత్రులు పాలనాపరమైన అంశాలపై ఢిల్లీ బాటపట్టగా, మరికొందరు పార్టీ పనులపై హస్తిన చేరుకుంటున్నారు.

కీలక నేతల హస్తిన టూర్‌తో కేబినెట్ విస్తరణపై కూడా టాక్స్ వినిపిస్తున్నాయి. మంత్రిపదవిపై ఎప్పటి నుంచో ఆశలు పెట్టుకున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కూడా ఢిల్లీకి వెళ్లడం, కేసీ వేణుగోపాల్‌ను కలిసే అవకాశం ఉండటం ఆసక్తి రేపుతోంది. ఇక స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఇప్పటికే ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో భేటీ కావడం కూడా చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ తాజా రాజకీయ పరిస్థితులపై ఖర్గేతో చర్చించిన గడ్డం ప్రసాద్.. కేబినెట్‌లో చోటు కల్పించాలని కోరినట్లు ప్రచారం జరుగుతోంది..

## థౌజండ్‌వాలా

-మొదటిపేజీ తరువాయి

కానీ, ఈసారి థౌజండ్‌వాలా సెలబ్రేషన్స్‌ని కొత్తగా ప్లాన్ చేసినట్టున్నారు. ప్లాన్‌బీని అమల్లో పెట్టినట్టునట్టుంది రేవంత్ సర్కార్. ఏమిటా ప్లాన్‌బీ? ఎవరిని టార్గెట్ చెయ్యడానికి? ప్రోగ్రామ్ థీమ్ ఏంటంటే... అంబర్‌పేట్‌లో మూసీనదిపై 52 కోట్లతో కట్టిన బ్రిడ్జిని ప్రారంభించడం. తర్వాత స్పోర్ట్స్ గ్రౌండ్‌లో పబ్లిక్ మీటింగ్.. అక్కడ సీఎం రేవంత్‌రెడ్డి స్పీచ్. కానీ, ఆ స్పీచ్‌కాపీలోనే ఒక చిన్న ఛేంజ్. చిన్నది కాదు పెద్దదే. మెయిన్ అపోజిషన్ పార్టీ ఊహించిందో లేదో గాని, రేవంత్‌రెడ్డి నుంచి బిగ్ అండ్ బిగ్గర్ ఛాలెంజ్. నీ పదేళ్ల విధ్వంసం.. నా వెయ్యి రోజుల సుపరిపాలన.. ఎవరెంత తోపో తేల్చుకుందామా అని. 2023 డిసెంబర్ 7న హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో సోనియా, రాహుల్, ప్రియాంక సమక్షంలో సీఎంగా రేవంత్‌రెడ్డి...

## 'శుద్ధీకరణ' పేరుతో సామాజిక అవమానం...



-మొదటిపేజీ తరువాయి

నాయకుల్లో ఒకరైన ఖర్గే ప్రసంగించిన వేదికను ఆ తర్వాత 'శుద్ధి' చేయాల్సిన ప్రదేశంగా చిత్రీకరించడం ఒక వ్యక్తికి జరిగిన అవమానం మాత్రమే కాదని, తరతరాలుగా వివక్ష, సామాజిక వెలివేత, అవమానాలను ఎదుర్కొన్న కోట్లాది దళితుల ఆత్మగౌరవంపై జరిగిన దాడిగా భావించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. "మనిషిని మనిషిగా చూడాలని రాజ్యాంగం చెబుతోందని,కానీ మనిషి నిలిచిన నేలను కూడా 'శుద్ధి' చేయాలనే మనస్తత్వం ఇంకా కొనసాగుతోందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా ఇటువంటి సామాజిక వివక్షకు భారతదేశం సాక్షిగా నిలవాల్సి రావడం అత్యంత దురదృష్టకరం" అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు.ఆగస్టు 8న హల్ద్వానీ రామ్‌లీలా మైదానంలో జరిగిన 'విజయ్ శంఖనాద్' బహిరంగ సభలో మల్లికార్జున ఖర్గే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలపైనే ప్రసంగించారని ఉత్తమ్ గుర్తుచేశారు. ఖర్గే ఏ మతాన్నీ, ఏ వర్గాన్నీ ప్రస్తావించలేదని, ఎవరికీ వ్యతిరేకంగా మాట్లాడలేదని తెలిపారు. అయితే సభ జరిగిన రెండు రోజుల తర్వాత అదే వేదికపై శ్రీరామ్ సేన ధర్మార్థ సేవా న్యాస్‌కు చెందిన సభ్యులు 'శుద్ధీకరణ' హవనం నిర్వహించారని పేర్కొన్నారు. అవమానించినవారిని వదిలేసి... ప్రశ్నించిన రాహుల్‌పై కేసులు పెట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు.ఈ ఘటన కంటే దానిపై అధికార వ్యవస్థ స్పందించిన తీరు మరింతగ్లాంతికరమని ఉత్తమ్ మండిపడ్డారు. 'శుద్ధీకరణ' కార్యక్రమాన్ని అంటరానితనానికి మరో రూపంగా అభివర్ణించిన లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారని తెలిపారు.అయితే అవమానకరమైన 'శుద్ధీకరణ' కార్యక్రమాన్ని నిర్వహించిన వారిపై చర్యలు తీసుకోవడానికి బదులుగా, అదే సంస్థకు చెందిన సభ్యుడి ఫిర్యాదు ఆధారంగా ఆగస్టు 30న ఉత్తరాఖండ్ పోలీసులు రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం న్యాయాన్ని తలకిందులు చేయడమేనని విమర్శించారు. "అవమానకరమైన చర్యను చేసినవారు ప్రశ్నలకు అతీతులా? ఆ చర్యను ప్రశ్నించిన వ్యక్తే నిందితుడా? ఇదే న్యాయమైతే న్యాయం అనే పదానికే కొత్త నిర్వచనం రాయాల్సి వస్తుందని ఆయన ఘాటుగా స్పందించారు. తప్పును ప్రశ్నించిన గొంతుపై కేసు పెట్టి, తప్పుకు కారణమైన చర్యను పక్కనపెట్టడం ప్రజాస్వామ్య స్ఫూర్తినే తలకిందులు చేసే రాజకీయ ధోరణి" అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు.ప్రశ్నించే గొంతులను అణచివేయడానికి, ప్రతిపక్ష నాయకులను భయపెట్టడానికి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో వ్యవస్థలను రాజకీయ ఆయుధాలుగా ఉపయోగిస్తున్నారనే ఆరోపణలకు రాహుల్ గాంధీపై నమోదైన ఎఫ్ఐఆర్ మరో ఉదాహరణగా నిలుస్తోందని అన్నారు. ఎఫ్ఐఆర్‌లతో సత్యాన్ని సంకెళ్లలో బంధించలేరు"ఎఫ్ఐఆర్‌ల సంఖ్య పెరిగితే సత్యం మారదు. కేసులు పెరిగితే ప్రశ్నలు చనిపోవు. అధికార బలం పెరిగితే రాజ్యాంగం చిన్నదైపోదు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం నేరం కాదు. సామాజిక వివక్షను ఎదిరించడం అంతకంటే నేరం కాదు" అని ఉత్తమ్ స్పష్టం చేశారు.దళితులు, ఆదివాసీలు, మైనారిటీలు, వెనుకబడిన వర్గాలతో పాటు సమాజంలోని ప్రతి అణగారిన వర్గానికి కాంగ్రెస్ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఎన్ని ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినా కులవివక్ష, ద్వేషం, బెదిరింపు రాజకీయాలకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ, కాంగ్రెస్ సాగిస్తున్న పోరాటాన్ని అడ్డుకోలేరని స్పష్టం చేశారు.

# నూతన లైబ్రరీని ప్రారంభించిన గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

- లైబ్రరీని యువత సద్వినియోగం చేసుకోవాలి
- ఎంతో కష్టపడి సోనాల మండలాన్ని సాధించాం
- చేయి చేయి కలిపి సోనాలను అభివృద్ధి చేసుకుందాం



**సీకే న్యూస్ బోథ్** సోనాల మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన పుస్తక పఠన కేంద్రం (లైబ్రరీ) మరియు పోస్ట్ ఆఫీసు భవన ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. లైబ్రరీను యువత సద్వినియోగం చేసుకోవాలని, యువత చెడు వ్యాసనాల నుండి కాపాడటానికి లైబ్రరీ ఉపయోగపడుతుందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కొరకు ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువత లైబ్రరీలో పుస్తకాల ద్వారా జనరల్ నాలెడ్జ్ పొందగలుగుతారని అన్నారు. అనవసరమైన అలవాట్ల నుంచి దూరంగా, లైబ్రరీ లో ఎక్కువ సమయం కేటాయించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, సర్పంచుల సంఘం అధ్యక్షులు స్వామి, స్థానిక సర్పంచ్ బిందుజా సుధీర్ రెడ్డి, బీఆర్ఎస్ సోనాల పట్టణ అధ్యక్షులు చిన్నయ్య గార్లతో పాటు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# షార్ట్ సర్క్యూట్ తో కాలిన ఇండ్లను పరిశీలించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

- బాధితులకు తక్షణ ఆర్థిక సహాయం అందజేత



**సి కె న్యూస్ బోథ్:** సోనాల మండలంలోని ఫుల్సింగ్ నాయక్ తాండ గ్రామానికి చెందిన రాథోడ్ గులాబ్ సింగ్ మరియు రాథోడ్ జోర్ సింగ్ గార్ల ఇండ్లు షార్ట్ సర్క్యూట్ తో కాలిపోయిన విషయం తెలుసుకున్న గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఈరోజు ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు. బాధితులను పరామర్శించి అండగా ఉండాలని నష్టపరిహారం అందేలా కృషి చేస్తానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎమ్మార్వో, ఎంపిడిఓ, నాయకులు మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, సర్పంచుల సంఘం అధ్యక్షులు స్వామి, మాజీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ బాబులాల్, తో పాటు మండల నాయకులు, ఆయా గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# రోటవేటర్‌లో పడి లారీ డ్రైవర్ మృతి

- కేసుపల్లిలో విషాద ఘటన.. వ్యవసాయ పనుల్లో ప్రమాదం




**సీకే న్యూస్ ఖమ్మం జిల్లా ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు సెప్టెంబర్ 01 2026:** వ్యవసాయ పనులు చేస్తున్న సమయంలో రోటవేటర్‌లో పడి ఓ లారీ డ్రైవర్ మృతిచెందిన విషాద ఘటన కేసుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఎనుముల గోపి (33), తండ్రి గురువయ్య, వృత్తిరీత్యా లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. రెండు రోజుల క్రితమే ఇంటికి వచ్చిన గోపి ప్రమాదవశాత్తు మృత్యువాత పడటంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

స్థానికుల వివరాల ప్రకారం.. గోపి వ్యవసాయ పనులకు సంబంధించిన సమయంలో రోటవేటర్ వద్దకు వెళ్లినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు రోటవేటర్‌లో పడిపోయినట్లు సమాచారం. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన గోపి అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిసింది. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న గ్రామస్థులు ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.

ప్రమాదాన్ని గుర్తించిన ట్రాక్టర్ డ్రైవర్,రైతు వెంటనే కేసుపల్లి గ్రామ సర్పంచ్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించినట్లు తెలిసింది. సమాచారం అందుకున్న సర్పంచ్ సంబంధిత వారికి విషయాన్ని తెలియజేసినట్లు సమాచారం. అనంతరం గోపి కుటుంబ సభ్యులకు ఈ ఘటన విషయం తెలియడంతో వారు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్నారు.

లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్న గోపి పని నిమిత్తం బయట ప్రాంతంలో ఉండి, రెండు రోజుల క్రితమే స్వగ్రామానికి వచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇంటికి వచ్చిన కొద్ది రోజులకే ప్రమాదానికి గురై మృతిచెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

గోపి మృతి విషయం గ్రామంలో తెలియడంతో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రమాదం ఎలా జరిగింది.. రోటవేటర్‌లో గోపి ఏ విధంగా పడిపోయాడు అనే విషయాలపై స్థానికులు చర్చించుకున్నారు. వ్యవసాయ పనుల్లో యంత్రాలను ఉపయోగించే సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని గ్రామస్థులు పేర్కొన్నారు.

ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించినట్లు తెలిసింది. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, ఘటన జరిగిన తీరుపై విచారణ చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించే ప్రక్రియపై సంబంధిత అధికారులు చర్యలు చేపట్టినట్లు సమాచారం. పోలీసుల విచారణ అనంతరం ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

గోపి మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. రెండు రోజుల క్రితమే ఇంటికి వచ్చిన వ్యక్తి ఇలా ప్రమాదంలో మృతిచెందడం కుటుంబ సభ్యులను తీవ్రంగా కలచివేసింది.

# ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గారి సభ వేదికను గంగాజలంతో శుద్ధి చేసిన బీజేపీ నాయకులపై చర్యలు తీసుకోవాలి - బోథ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు.

**సికె.న్యూస్.బోథ్**
ఉత్తరాఖండ్ రాష్ట్రం హల్దినివ లో ఇటీవల నిర్వహించిన ఏఐసీసీ అధ్యక్షులు, రాజ్యసభ ప్రతిపక్ష నేత
మల్లికార్జున ఖర్గే బహిరంగ సభ వేదికను, సభ ముగిసిన వెంటనే బీజేపీ నాయకులు గంగాజలంతో శుద్ధి చేయడం అత్యంత హేయమైన, అమానవీయమైన చర్య.
దేశంలోనే అత్యున్నత పదవుల్లో ఉన్న ఒక దళిత నాయకుడి పట్ల, కేవలం ఆయన కులం కారణంగా బీజేపీ నాయకులు ఈ విధంగా వ్యవహరించడం, వారి కుల వివక్ష భావజాలానికి, రాజ్యాంగ వ్యతిరేక విధానానికి నిదర్శనం. భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను, దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిచే విధంగా వ్యవహరించిన బీజేపీ నాయకుల తీరును కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది.
కావున, ఈ అమానుష చర్యకు పాల్పడిన బీజేపీ నాయకులపై వెంటనే ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈరోజు బోథ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది.
ఫిర్యాదు కార్యక్రమంలో పాల్గొన్నవారు:
బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ , బోథ్ మండల కన్వీనర్ భోజన్న బోథ్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు అడిగే ఆశన్న , ఆదిలాబాద్ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి మల్యాల అంజయ్య మార్కెట్ డైరెక్టర్లు జె. భోజన్న, మునీశ్వర్, సోమన్న, శ్రీ వి. శేఖర్ గార్లు, కాంగ్రెస్ నాయకులు పన్నాల శేమేందర్ రెడ్డి గిరీష్ మహమ్మద్ కౌసర్, అబ్రార్, షేక్ అమిరుద్దీన్, శ్రీ ఫిరోజ్ ఖాన్, గంగన్న తదితరులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాల్వ చివరి వరకు నీటిని విడుదల చేసి రైతులు వేసుకున్న పంటలను కాపాడండి



- గన్నా చంద్రశేఖర్ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

**గరిడేపల్లి సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు**
నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలోని కొన్ని వేల ఎకరాలలో,లక్షలాది రూపాయలు ఖర్చులు పెట్టి రైతులు వరి పంటను సాగు చేసుకున్నారని,నాగార్జున సాగర్ శ్రీశైలం ప్రాజెక్టులో నీటి లభ్యత ఆశాజనకంగా ఉన్నందున సాగర్ ఆయకట్టు పరిధిలోని మేజర్లన్నిటికీ నీటిని విడుదల చేసి రైతులు వేసిన పంటలను కాపాడాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గరిడేపల్లి మండల కేంద్రంలో సిపిఐ పార్టీ మండల సమితి సమావేశం సీనియర్ నాయకులు యడ్ల అంజరెడ్డి అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఈ సందర్భంగా మాట్లాడుతూ సాగర్ ఆయకట్టు పరిధిలో వరి పంట తప్ప వేరే పంటలు పండే అవకాశం లేనందున రైతులు బోర్లు,బావులు,చెరువుల కింద వరి నాట్లు వేసుకున్నారని ఆ పంటలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని అన్న ఆయన అన్నారు.
శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా ఆంధ్ర పాలకులు విచ్చలవిడిగా నీటిని తీసుకుంటున్నారని వారు ఆ నీరు తీసుకోకుండా కట్టడి చేసి, న్యాయం గా మన తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నీటి వాటాను తీసుకొని రైతులు వేసుకున్న పంటలను, చివరి తూము వరకు టైలండ్ వరకు సాగర్ నీటిని ఇచ్చి వేసిన వరి పంటను కాపాడాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.
ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు,సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి త్రిపురం సుధాకర్ రెడ్డి,రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బిల్లా కనకయ్య,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఎడ్ల అంజిరెడ్డి, కుందూరు వెంకట్ రెడ్డి, పోకల అంజనేయులు, తిరుగమల్ల కిరణ్, వేషాల ఆంజనేయులు, ప్రతాని సైదులు, పంగ గోవిందు,కట్టా అశోక్,షేక్ నబి సాహెబ్,పీర్ సాహెబ్,దైద ప్రేమానందం,అంబటి వెంకటరెడ్డి,చవ్వా వెంకన్న,కుంభం వెంకన్న,సాగి వెంకటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు

# అనుమతి లేని సభలు, ర్యాలీలపై కఠిన చర్యలు

## శాంతిభద్రతల పరిరక్షణే పోలీసుల లక్ష్యం: జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్

**సీకే న్యూస్ ప్రతినిధి, వనపర్తి జిల్లా**
వనపర్తి, సెప్టెంబర్ 1: జిల్లాలో శాంతిభద్రతలను పటిష్టంగా కొనసాగించేందుకు సెప్టెంబర్ 1 నుంచి 30వ తేదీ వరకు 30 పోలీస్ యాక్ట్--1861 అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్ తెలిపారు.
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లా పరిధిలో పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా బహిరంగ సభలు, ర్యాలీలు, ధర్నాలు, నిరసనలు, ఊరేగింపులు, భారీ సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. ప్రజల సాధారణ జీవనానికి అంతరాయం కలిగించే, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే కార్యక్రమాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమన్నారు.
ఏదైనా సంస్థ, సంఘం లేదా వ్యక్తి బహిరంగ కార్యక్రమం నిర్వహించాలనుకుంటే సంబంధిత పోలీసు అధికారులను ముందుగానే సంప్రదించి అనుమతి పొందాలని సూచించారు. 30 పోలీస్ యాక్ట్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
ప్రజల భద్రత, ప్రశాంతత, సామాజిక శాంతిని పరిరక్షించడమే ఈ నిబంధనల ప్రధాన ఉద్దేశమని ఎస్పీ పేర్కొన్నారు. ప్రశాంత వనపర్తి కోసం ప్రజలందరూ పోలీసుశాఖకు సహకరించి శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఆమె విజ్ఞప్తి చేశారు.




# సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను అమలు చేయాలి,



**సెప్టెంబర్ 01 (సీ కే న్యూస్) చేగుంట** టీజీఇ జేఏసీ ఆధ్వర్యంలో గతంలో ప్రకటించిన విధంగా నేడు రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో మండల కేంద్రాలను సిపిఎస్ ని రద్దుచేసి ఓ పి ఎస్ ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు అదేవిధంగా ప్రభుత్వం హామీ ఇచ్చిన 59 హామీలను కచ్చితంగా ఈ ఐదు హామీలను నెరవేర్చాలని ఈ సందర్భంగా జేఏసీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు తక్షణమే సిపిఎస్ ను రద్దు చేస్తూ పెండింగ్ డీఏలను విడుదల చేస్తూ మంచి ఫిట్మెంట్తో పిఆర్సిని వెంటనే ప్రకటించాలని ఈ సందర్భంగా ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం నాయకులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో బాల్ లక్ష్మి ఎంఈఓ నీరజ ఎంపీడీవో విజయ్ శ్రీనివాస్ ఆఫీస్ సిబ్బంది మరియు ఎస్ టి యు టి ఎస్, టీ ఆర్ టీ యఫ్ ఏపీటీఎఫ్, యుటిఎఫ్, ఉపాధ్యాయ ససంఘాల అధ్యక్ష కార్యదర్శులు, పెంటా గౌడ్, మనోహర్ రావు, జగన్ లాల్,నర్సింహా రావు, యాదగిరి, బాలపోచయ్య నాయకులు నర్సింలు నగేష్, సురేందర్, సిద్ధిరాములు, కిషన్, సుధాకర్ రెడ్డి, పాషా,సలీం తదితరులు పాల్గొన్నారు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారుం

# ప్రమాదంలో గాయపడిన బాధితులను పరమర్శించిన

మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి



**సెప్టెంబర్ 01 (సీ కే న్యూస్) చేగుంట** బాధితులను పరామర్శించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, దౌల్తబాద్ మండలం గొడుగుపల్లి గ్రామనికి చెందిన కర్రె యాదమ్మ రోడ్డు ప్రమాదం లో గాయపడిగా విషయం తెలుసుకున్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి బాధితులను సిద్దిపేట్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యాదమను పరామర్శించడం జరిగింది, అలాగే బిఆర్ఎస్ నాయకులు కేర్ భీమసేన తమ్ముడు ఐదు రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకొని అతని కుటుంబాని పరమర్శించారు, ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ నల్ల ఆంజనేయులు, యూత్ కాంగ్రెస్ నాయకులు బాల శేఖర్ రెడ్డి, మద్దెల మల్లేష్, నల్ల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు,

# సంచార జాతులకు ప్రభుత్వమే ఆత్మగౌరవ భవనాలు నిర్మించి ఇవ్వాలి

**ప్రతి కులానికి ప్రత్యేక భవనం ఏర్పాటు చేయాలి: సంచార జాతుల నాయకుల డిమాండ్**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** విముక్తి జాతుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ, ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో ఖమ్మం ×ఙూజ కాంప్లెక్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సంచార జాతుల నాయకులు పాల్గొని ప్రభుత్వానికి పలు డిమాండ్లు చేశారు.
ఈ కార్యక్రమానికి సంచార జాతుల ఖమ్మం జిల్లా అధ్యక్షులు వల్లెపు సోమరాజు అధ్యక్షత వహించారు. డా. కె.వి. కృష్ణారావు , డెరంగుల బ్రహ్మం ప్రధాన వక్తలుగా పాల్గొని ప్రసంగించారు.
ఈ సందర్భంగా వల్లెపు సోమరాజు మాట్లాడుతూ సంచార జాతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. సంచార జాతులకు చెందిన ప్రతి కులానికి ప్రభుత్వమే స్థలం కేటాయించి, ఆత్మగౌరవ భవనాలను నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.
డా. కె.వి. కృష్ణారావు మాట్లాడుతూ సంచార జాతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని అన్నారు. ఆత్మగౌరవ భవనాలు కేవలం సమావేశాల కోసం మాత్రమే కాకుండా ఆయా కులాల సంస్కృతి, సంప్రదాయాలు, చరిత్రను భవిష్యత్ తరాలకు అందించే కేంద్రాలుగా తీర్చిదిద్దాలని కోరారు.
డెరంగుల బ్రహ్మం మాట్లాడుతూ సంచార జాతుల పట్ల ప్రభుత్వానికి ప్రత్యేక బాధ్యత ఉందన్నారు. ప్రతి కులానికి ఆత్మగౌరవ భవనం నిర్మించి ఇవ్వడంతో పాటు, వాటి నిర్వహణకు కూడా ప్రభుత్వం తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.
నాయకుల ప్రధాన డిమాండ్లు
సంచార జాతులకు చెందిన ప్రతి కులానికి ప్రభుత్వమే ఆత్మగౌరవ భవనం నిర్మించి ఇవ్వాలి.
ఆత్మగౌరవ భవనాల కోసం ప్రభుత్వమే స్థలం కేటాయించాలి.
భవనాల నిర్మాణానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి.
ఆయా కులాల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించే విధంగా భవనాలను అభివృద్ధి చేయాలి.
భవనాల నిర్వహణకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలి.
సంచార, విముక్త జాతుల అభివృద్ధికి ప్రత్యేక సంక్షేమ ప్రణాళిక రూపొందించాలి.
సంచార జాతుల యువతకు విద్య, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలి.
నామినేటెడ్ పదవుల్లో సంచార జాతులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలి.
"ఆత్మగౌరవ భవనం అనేది కేవలం ఒక భవనం కాదు---ప్రతి సంచార జాతి కులం యొక్క చరిత్ర, సంస్కృతి, ఐక్యతకు ప్రతీక. అందుకే వాటిని ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలి" అని నాయకులు స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో పొదిలి నరసింహారావు, పూసల షేక్ మస్తాన్, గారడీ సాయిబు పఠాన్ బడే ఖాన్, బత్తుల గోపాల్, ఒర్సు కృష్ణ, మల్లూరు కృష్ణయ్య, బాలేఘాట్ నరసింహారావు తదితర ముఖ్య అతిథులు పాల్గొన్నారు.
అలాగే చల్లాయాలద్రి, వల్లెపు హరిష్, నాగేశ్వరరావు, రాము, ఉపేందర్, రాములు,ు
పెనుగొండ వీరయ్య, వెంకన్న, వేముల వెంకటనారాయణ, సర్వేశ్, ఎడుకొండలు, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు తదితర సంచార జాతుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తల సమావేశం

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట్ రమణ**



**గరిడేపల్లి సికె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సూర్యాపేట జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరై, వైద్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలకు పలు సూచనలు, దిశానిర్దేశాలు చేశారు.

ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడంలో ఆశా కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రతి ఆశా కార్యకర్త తమ పరిధిలోని కుటుంబాలను నిరంతరం సందర్శిస్తూ, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, వృద్ధులు మరియు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి అవసరమైన ఆరోగ్య సేవలు అందేలా కృషి చేయాలని సూచించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన అన్ని టార్గెట్లన నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా గర్భిణీల ముందస్తు నమోదు (గూచీజ), సంస్థాగత ప్రసవాలు, పూర్తి స్థాయి టీకాకరణ, కుటుంబ నియంత్రణ, ఎన్ సి డి స్క్రీనింగ్, టిబి గుర్తింపు మరియు చికిత్స, మాతా–శిశు ఆరోగ్య కార్యక్రమాలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరినీ ప్రభుత్వ ఆరోగ్య సేవల పరిధిలోకి తీసుకురావాలని, గ్రామస్థాయిలో ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి అవసరమైన వైద్య సేవలకు రిఫర్ చేయాలని సూచించారు. అలాగే ఆశా కార్యకర్తలు తమ రోజువారీ కార్యకలాపాలను సక్రమంగా నమోదు చేసుకోవడంతో పాటు, రిజిస్టర్లు, రికార్డులు మరియు సంబంధిత నివేదికలను ఎప్పటికప్పుడు అప్‌డేట్‌గా ఉంచాలని ఆదేశించారు. ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, ప్రభుత్వ ఆరోగ్య పథకాలు మరియు సేవలు ప్రతి కుటుంబానికి చేరేలా వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని డీఎంహెచ్ఓ సూచించారు. ప్రతి ఆరోగ్య కార్యక్రమం లక్ష్యాన్ని సాధించడం, ప్రతి అర్హుడికి ప్రభుత్వ ఆరోగ్య సేవలు అందించడం మనందరి బాధ్యత. సమన్వయంతో పనిచేసి గరిడేపల్లి మండలాన్ని ఆరోగ్య కార్యక్రమాల అమలులో ముందంజలో నిలపాలి" అని డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ పేర్కొన్నారు.

ఈ సమావేశంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నరేష్ , ఆశ డిస్ట్రిక్ట్ కమ్యూనిటీ మొబలైజర్ ఉపేందర్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాస్కర్ రాజు, హెల్త్ సూపర్‌వైజర్ రంగమ్మ యమ్ యల్ హెచ్ పీ లు లు, హెల్త్ అసిస్టెంట్ ఫీమేల్, ఇతర ఆరోగ్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ 1000. రోజుల పాలనపై బిఆర్ఎస్ పార్టీ సమరభేరి

**మాజీ మండల పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్**



**గరిడేపల్లి సీకే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** మండల కేంద్రంలో ఈరోజు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ.కేటీఆర్ పిలుపు మేరకు, మాజీ మంత్రివర్యులు శ్రీ జగదీశ్ రెడ్డి , హుజూర్నగర్ నియోజకవర్గం సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి ఆదేశాల మేరకుకాంగ్రెస్ 1000 రోజల వైఫల్య పాలనపై బీఆర్ఎస్ సమరభేరికాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ చేపట్టనున్న కాంగ్రెస్ 1000 రోజుల వైఫల్య పాలనపై సమరభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అని హుజూర్నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారుకాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఏం దక్కింది? ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేశారుగత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల్లో ఎన్ని కొనసాగిస్తున్నారు? అనే అంశాలను ప్రజల ముందుంచి, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సమరభేరికి సిద్ధం కావాలి100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి..1,000 రోజులవుతున్నా ప్రజలను నట్టేట ముంచిన కాంగ్రెస్ పార్టీ 420 మోసాలపై బీఆర్ఎస్ సమరశంఖం పూరిస్తోందిఅబద్ధాలు, వంచనలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజాక్షేత్రంలో నిలదీసేందుకు సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు నివేజికావర్గ లో ఉన్న అన్ని గ్రామాలలో ప్రతి ఒక్కరోజు కార్యాచరణ ప్రకారం ప్రతి ఒక్క కార్యక్రమాలు చేసి కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని వారు అన్నారు పోరుబాట!

ప్రజా గళమై కదం తొక్కుదాం.. కాంగ్రెస్ మోసపూరిత పాలనపై తిరగబడదాం మనీ వారు కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులుగుగులోతు కృష్ణా నాయక్ మరియు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి మాజీ సింగిల్ విండో చైర్మన్ వీరం రెడ్డి శశిబిరెడ్డి సర్పంచులు మాశెట్టి శ్రీహరి బొలిశెట్టి సుధీర్ మాజీ సర్పంచ్ కీత జ్యోతి రామారావు భాస్కర్ కడియం నళిని వెంకటరెడ్డి బీసీ నాయకులు పోలేపల్లి ఆనంద్ బాబు అధికార ప్రతినిధి రాం సైదులు మండల మాజీ ప్రధాన కార్యదర్శి ఒక్క వంతుల ప్రార్ధ సారథిబుల్లెట్ వెంకటేశ్వర్లు గడ్డంఅనిల్ బెక్కం విజయ్ జయరాజు దేవరాజు గ్రామ శాఖ అధ్యక్షులువీరస్వామి దేవరాజు బాలకృష్ణ సైదులుబి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డెక్కిన రైతన్న రహదారి పై ధర్నా





**సెప్టెంబర్ 01 సీ కే న్యూస్ చేగుంట** చేగుంట పట్టణ కేంద్రంలోని మక్కా రాజు పేట్ చౌరస్తా లో యూరియా కొరతపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, మంగళవారం రైతులు ధర్నాకు దిగారు. ఫర్టిలైజర్ యాప్ ను రద్దు చేసి, పాత పద్ధతిలోనే యూరియా పంపిణీ చేయాలని రైతులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాప్ లో నమోదు చేసిన ఐదు నిముషాలు లోపే యూరియా స్టాక్ అయిపోయిందని, షాప్ యజమాని చెబుతున్నారని, సర్వర్ సమస్యలతో చదువురాని రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కనీసం ఒకటి, రెండు యూరియా బస్తాలైనా దొరికేవని, ఇప్పుడు ఈ యాప్ ద్వారా ఒక్క బస్తా కూడా యురియా దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు .విషయం తెలుసుకున్న చేగుంట ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడి, త్వరలోనే యాప్ లో బుక్ చేసుకున్న ప్రతి ఒక్క రైతు కి యూరియా వచ్చేటట్లు చూస్తానని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించి రాస్తారోకో విరమించారు.

## దేశంలో ఏ రాష్ట్రం లో లేని విధంగా ప్రజా ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలు



**సీకే న్యూస్ ప్రతినిధి ఆదిలాబాద్**

ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజాల పాలన అద్భుతం మాజీ ఎంపీ సోయం బాపూరావు

ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల్లో అద్భుతంగా పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం పథకాలతో ముందుకు సాగుతుందన్నారు. ఈరోజు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మీడియా తో మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ మాజీ ఎమ్మెల్లే రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు మాట్లాడుతూ గత 10 సంవ్వస్సరాల్లో ఏ ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల్లో 72 వేలకు పైగా నిరుపేదలకు కొత్త రేషన్ కార్డులు అందజేసిందన్నారు. 200 యూనిట్ల ఉచిత కరెంటు అందిస్తూ పేదల ఇంట్లో వెలుగులు నింపుతున్నారన్నారు. గారిబోళ్ళు కూడా సన్న బియ్యం తినాలానే ఉద్దేశంతో అర్హులందరికీ ఉచిత సన్నభియ్యం అందిస్తుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మహిళలకు ఉచిత బస్సు అందిస్తూ పెద్దన్నాల ఆదుకుంటున్నారన్నారు. 12 వందలకు ఉన్న గ్యాస్ సిలెండర్ ను సబ్సిడీ అందిస్తూ ఐదు వందలకే అందజేయ్యడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు 4 లక్షల 50 వేలకు పైగా ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేసి చరిత్ర సృష్టించిందన్నారు. ఏక కాలంలో 25 లక్షల రైతులకు రెండు లక్షల రుణ మాఫీ చేసి అందుకున్న ఏకైక ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అన్నారు. దీ=ూ బీజేపీ పార్టీలు ఎన్ని అబద్దపు మాటలు చెప్పిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఇంకో రెండు సార్లు 10 యేండ్ల పాటు ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉండడం ఖాయం అన్నారు. మీడియా సమావేశం లో బోథ్ ఇంచార్జ్ ఆడే గజేందర్, మాజీ డిసిసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్, మాజీ డిసిసిబి చేర్మెన్ అడ్డి భోజ రెడ్డి, దామోదర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చేర్మెన్ సంజీవ్ రెడ్డి,మాజీ ఫ్లోర్ లీడర్ బండారి సతీష్, మాజీ జెడ్పిటిసి గణేష్ రెడ్డి,ఎస్సి సెల్ చెర్మన్ పరమేశ్వర్, మునిగేల నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అధికారుల సంఘానికి నూతన కార్యవర్గం ఎన్నిక

**సిబ్బంది సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలి: జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్**

**సీకే న్యూస్ ప్రతినిధి, వనపర్తి జిల్లా వనపర్తి, సెప్టెంబర్ 1:**
వనపర్తి జిల్లా పోలీస్ అధికారుల సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రశాంతంగా, పారదర్శకంగా, ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించారు. మొత్తం 13 మందితో కూడిన నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్ తెలిపారు.

ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులను ఎస్పీ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన కార్యవర్గం పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.



నూతన కార్యవర్గం వివరాలు:
అధ్యక్షుడు: గోవిందు, హెడ్ కానిస్టేబుల్, ఐటీ సెల్, వనపర్తి
ఉపాధ్యక్షుడు––1: అప్పలనాయుడు, వెల్ఫేర్ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్
ఉపాధ్యక్షుడు––2: జయన్న, ఎస్సై, ఆత్మకూరు
కార్యదర్శి: నాగరాజు, ఏఆర్ఎస్సై, డీఏఆర్, వనపర్తి
జాయింట్ సెక్రటరీ: సురేందర్, కానిస్టేబుల్, వీపనగండ్ల పోలీస్ స్టేషన్
ఆర్గనైజింగ్ సెక్రటరీ: మధు, కానిస్టేబుల్, శ్రీరంగాపూర్ పోలీస్ స్టేషన్
కోశాధికారి: రాజశేఖర్, కానిస్టేబుల్, వనపర్తి టౌన్ పోలీస్ స్టేషన్
కార్యవర్గ సభ్యులు: రమేష్ బాబు, ఆంజనేయులు, అశోక్ నాయుడు, బాలయ్య, నాగలక్ష్మి, సుజాత.

ఈ సందర్భంగా ఎస్పీ సునిత రెడ్డి మాట్లాడుతూ.. పోలీస్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలు, వారి సంక్షేమానికి సంబంధించిన అంశాలను సంఘం ప్రతినిధులు తన దృష్టికి నేరుగా తీసుకురావచ్చని తెలిపారు. సిబ్బంది సంక్షేమం కోసం అవసరమైన చర్యలు తీసుకోవడంలో జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు.

నూతన కార్యవర్గ సభ్యులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ సిబ్బంది సమస్యల పరిష్కారం, సంక్షేమం, ఐక్యత కోసం కృషి చేయాలని ఎస్పీ సూచించారు. అదే సమయంలో పోలీస్ శాఖ నిబంధనలు, చట్టపరమైన పరిధిలోనే సంఘం కార్యకలాపాలు కొనసాగించాలని స్పష్టం చేశారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, బాధ్యత, నిబద్ధతతో వ్యవహరిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

నూతన కార్యవర్గ సభ్యులకు జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, డిసిఆర్బీ డీఎస్పీ బాలాజీ నాయక్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, పోలీస్ అధికారుల సంఘం సభ్యులు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తంకుమార్ రెడ్డి దంపతులపై బృహత్తరమైన అభిమానం చాటుకున్న సర్పంచ్

**జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుండు రామంజిగౌడ్**




**గరిడేపల్లి సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు.** మండల పరిధిలో ఉన్నరాయినిగూడెంలో గ్రామంలో ముత్యాలమ్మ బోనాల పండుగ సందర్భంగా గ్రామ సర్పంచ్ జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గుండు రామాంజి గౌడ్ తమ అభిమాన నాయకుడు హుజూర్నగర్ శాసనసభ్యులు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి వారి సతీమణి కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి పై గ్రామ సర్పంచ్ గుండు రామంజిగౌడ్ అభిమానాన్ని చాటుకున్నాడు నాయకుడిపై ఉన్న అమితాభిమానాన్ని వినూతన రీతిలో ప్రదర్శించాడు

ముత్యాలమ్మ పండగ సందర్భంగా సివిల్ సప్లై అండ్ భారీ నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి కోదాడ ఎమ్మెల్యే ఎస్టిమేషన్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ పద్మావతి రెడ్డి హస్తం గుర్తులను గ్రామంలో ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా తన ఇంటి ముందు విద్యుత్ కాంతులతో వారి ముఖచిత్రాలను ఏర్పాటు చేశారు ఈ చిత్రాలను చూసి గ్రామ ప్రజలు బంధుమిత్రులు కోదాడ మిర్యాలగూడ ప్రధాన రహదారిపై వెళ్ళు ప్రజలుపలువురు చాలాఆసక్తిగా చూస్తున్నారు గ్రామ సర్పంచ్ గుండు రామంజిగౌడ్ వారి అభిమాన నాయకులపై ఈ చిత్రాలను ఏర్పాటు చేయడంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలి

- పెన్షనర్ల విద్రోహ దినోత్సవం సందర్భంగా నాగులవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుల నిరసన



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**
నాగులవంచ: సీపీఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్)ను రద్దు చేసి ఓపీఎస్ (పాత పెన్షన్ విధానం)ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న పెన్షనర్ల విద్రోహ దినోత్సవం సందర్భంగా నాగులవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు.

కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ అయూబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొని సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా తమ నిరసనను వ్యక్తం చేశారు. ఉద్యోగుల భవిష్యత్ ఆర్థిక భద్రతకు పాత పెన్షన్ విధానం ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, ఉద్యోగులకు భరోసానిచ్చే ఓపీఎస్‌ను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కృష్ణార్జున, అల్ల విజయ్, శ్రీనివాసరావు, వెంకటరెడ్డి రాంబాబు, నాగేశ్వరరావు, మల్లయ్య, వీరాంజనేయులు, వేణు, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి



**సి కె న్యూస్ బజార్హత్నూర్** దీర్ఘకాలిక వ్యాధులపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి:– పి. హెచ్. సి.వైద్యులు డాక్టర్ నవీన్ రెడ్డి

బజార్హత్నూర్ :– దీర్ఘకాలిక వ్యాధులైన టిబి,లేప్రసి, ఎయిడ్స్ వ్యాధులపై వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నవీన్ రెడ్డి ఉన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిబి, కుష్టు వ్యాధులకు ఆధునిక చికిత్స అందుబాటులో ఉన్నదని, ఈ వ్యాధులను పూర్తిగా నయం చేయవచ్చని పేర్కొన్నారు. ఎయిడ్స్ వ్యాధిబారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది నిరంతరం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పారా మెడికల్ అధికారులు వామన్ రావు, రమేష్, హెచ్ ఇ ఓ సూర్య ప్రకాష్, సూపర్వైజర్ రవీందర్ వైద్య సిబ్బంది గాజుల రమేష్, అశోక్, వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి పరామర్శ



**గరిడేపల్లి సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** మండలం, వ్ట?లిదండ గ్రామం లోఇటీవల ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తో మృతి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త గోదాటి సైదులు కుటుంబాన్ని పరామర్శించి,అలాగే అనారోగ్యంతో మృతి చెందిన సూర్యాపేట జిల్లా ఐ ఎఫ్ టి యు అధ్యక్షులు కామేళ్ల నవీన్ గారి కుటుంబాన్ని పరామర్శించి,అలాగే అనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పెండెం వీరస్వామి నీ పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ హుజూర్నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి, ఇట్టి కార్యక్రమంలో హుజూర్నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి బి ఆర్ఎస్ పార్టీ నాయకులు గడ్డిపల్లి సర్పంచ్ మాశెట్టి శ్రీహరి, నల్లపాటి భాస్కర్,కిత రామారావు, ఆనంద్ బాబు,వెంకటేశ్వర్లు, దేవరం బాలకృష్ణ,గడ్డం అనిల్ కుమార్,చిన్నగాని రామ్మోహన్, గుంటి వెంకటేశ్వర్లు,కొంపెల్లి సోమయ్య, కారింగుల రవి కామల్ల ఆందోని, మండవ నగేష్,కామెళ్ళ భిక్ష, వ్ట?లిదండ గ్రామ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రాహుల్ గాంధీపై కేసులకు నిరసనగా

# చింతకానిలో కాంగ్రెస్ ర్యాలీ



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని: ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీపై ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో బీజేపీ ప్రభుత్వం అక్రమ కేసులు నమోదు చేసిందని ఆరోపిస్తూ చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపి యాదవ్ మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరంకుశ వైఖరిని అవలంబిస్తోందని విమర్శించారు.ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని, రాజకీయ కక్ష సాధింపు చర్యలను ఖండిస్తున్నామని తెలిపారు.కార్యక్రమానికి మత్కేపల్లి ఏఎంసీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్, జిల్లా నాయకులు కొప్పుల గోవిందరావు, ఎస్.కె. అబ్దుల్, కూరపాటి కిషోర్, ఏఎంసీ డైరెక్టర్లు బందీల నాగార్జున, ఎస్.కె. కాసిం, సర్పంచులు కిలారి మనోహర్, ఉపేందర్ లోయ, ఆవుల నాగేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.అలాగే నెల్లూరు కోటేశ్వరరావు, బొర్రా ప్రసాద్, ఆలస్యం బసవయ్య, రామకృష్ణ, సతీష్, సూరారెడ్డి, రాంబాబు, యాదయ్య, చెన్నప్ప, సుబ్బయ్య, వెంకటేశ్వర్లు, చిన్నప్ప, శ్రీనివాసరావు, రాంప్రసాద్, నాగేశ్వరరావు, సుభాని తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కుంటలు ఏర్పాటు

పాల్గొన్న సర్పంచ్ కిలారు మనోహర్ బాబు




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని గ్రామం లో కిలారు బాబురావు కు చెందిన వ్యవసాయ భూమిలో వ్యవసాయ కుంట పనులు ప్రారంభించిన సర్పంచ్ కిలారు మనోహర్ బాబు వ్యవసాయ కుంట నిర్మాణ పనుల పురోగతి, నాణ్యతన ఉండాలని సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు

రైతులకు సాగునీటి వసతి కల్పించడంతో పాటు భూగర్భ జలాల పెంపునకు వ్యవసాయ కుంటలు ఎంతగానో ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు. కుంట నిర్మాణ పనులను నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని సూచించారు

ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ రాము, కృష్ణయ్య చింతకాని సెక్రటరీ రమేష్ బాబు, ఫీల్డ్ అసిస్టెంట్ తలారి వేణు, వార్డ్ మెంబర్లు కిలారు బాబురావు వేముల ఆకాష్ షేక్ రహితుల్లా, నాయకులు షేక్ జానీ మియా, కోలా నాగేశ్వరరావు,నారపోగు రామకృష్ణ మరియు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు

# పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలి: టీజీఈ జెఏసి,



**సెప్టెంబర్ 01 (సీ కే న్యూస్) చేగుంట :** సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా టీజీ ఈ జెఏసి రాష్ట్ర అధ్యక్షులు లచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి వొడ్నాల రాజశేఖర్ పిలుపు మేరకు చేగుంట మండలంలోని చేగుంట మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంట, వడియారం, చందాయిపేట, కరీంనగర్, రెడ్డిపల్లి, బోనాల, ఎంపీపీ ఎస్ చేగుంట, చిట్టోజి పల్లి, కసాన్పల్లి, గొల్లపల్లి, రెడ్డిపల్లి, వడియారం, కర్నాల్ పల్లి, బోనాల, రెడ్డిపల్లి కాలనీ, పొలంపల్లి, గోపాల్ పురం, వల్లభాపూర్, గొల్లపల్లి తాండ, చందాయిపేట, వివిధ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన సమయంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా టీజీఈజేఏసీ రాష్ట్ర నాయకులు చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఆరు నెలల్లోపు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అమలులో ఉన్న కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని (ఓపిఎస్) కొనసాగిస్తామని కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో హామీని ఇచ్చిందని, ఆ హామీనీ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న పి ఆర్ సి డి ఎ, విడుదల చేయాలని, 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో టీజీ ఈ జెఏసి నాయకులు రావుల వెంకటేష్, తంగేళ్లపల్లి కృష్ణమూర్తి, మల్లికార్జున్, రాజశేఖర్, యాదగిరి, మల్లారెడ్డి, మధునాల శ్రీనివాస్, తిరుపతి, శ్రీనివాస్, నరేష్, బక్కప్ప, సంగీత, రాధా, సరస్వతి, రమా, ఉమాదేవి, శ్రీలత, చరణ్ దాస్, ప్రభాకర్ రెడ్డి, వీణ, శివకుమార్, సలీం, సిద్ధి రాములు,విజయలత, సంధ్యారాణి, పద్మ, కరుణ, అమరేశ్వరి, సిద్ధి రాములు, సత్యనారాయణ, ఉమామహేశ్వరి, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ 1000 రోజుల విఫల పాలనపై బీఆర్ఎస్ సమరభేరి

- 6 గ్యారంటీలు, 420 హామీల అమలుకు 8 రోజుల పాటు వినూత్న నిరసనలు
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



**సీకే న్యూస్ ప్రతినిధి, వనపర్తి జిల్లా:** కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 8 రోజుల పాటు వివిధ ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.

మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పార్టీ శ్రేణులకు ఆందోళన కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందిందని, మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో సంక్షేమాన్ని విస్మరించి విధ్వంస పాలన సాగిస్తోందని ఆరోపించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలు, 420 హామీలు, 11 డిక్లరేషన్లను అమలు చేసే వరకు ప్రజల తరఫున పోరాటం కొనసాగించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రైతు భరోసా, రుణమాఫీ, పంటలకు బోనస్, రైతు కూలీలకు ఆర్థిక సహాయం, నిరుద్యోగ భృతి, విద్యా భరోసా, ఆటో కార్మికులకు ఆర్థిక సాయం, మహిళలకు ఆర్థిక సహాయం, వృద్ధులు, బీడీ కార్మికులు, దివ్యాంగులకు ఆర్థిక సాయం, కళ్యాణలక్ష్మి--షాదీముబారక్ కింద తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర హామీలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

'ఎస్ఐఆర్'పై సమీక్ష

నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు), నాయకులు ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో క్రియాశీలకంగా పనిచేశారని నిరంజన్‌రెడ్డి అభినందించారు. కార్యక్రమం ముగిసిందని నిర్లక్ష్యం చేయకుండా, ఓటర్లకు వచ్చే నోటీసుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నోటీసుల పరిష్కారానికి ప్రజలకు అందుబాటులో ఉండాలని పార్టీ నాయకులకు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షుడు పలుస రమేష్‌గౌడ్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ బి. లక్ష్మయ్య, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మాజీ ఎంపీపీ కృష్ణానాయక్, మాజీ జెడ్పీటీసీ కర్రెస్వామి, కౌన్సిలర్ మురళీసాగర్, మండల పార్టీ అధ్యక్షులు కె. మాణిక్యం, గంధం పరంజ్యోతి, రాళ్ల కృష్ణయ్య, వనం రాములు, దిలీప్‌రెడ్డి, అల్వాల వెంకట్‌రెడ్డి, రఘువర్ధన్‌రెడ్డి, సర్పంచులు శోభ, తిరుపతయ్య, శేఖర్, నాగమ్మ, చిట్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

## నూతనగృహప్రవేశ కార్యక్రమంలోపాల్గొన్నసూడచైర్మన్‌లిపువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులునూతి సత్యనారాయణ



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలం కొదుమూరు గ్రామానికి చెందిన వేములసతీష్ జ్యోతి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించిన సూడ చైర్మన్ పువ్వాడ దుర్గాప్రసాద్ డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ జిల్లా నాయకులు పుచ్చకాయలవీరభద్రం మొక్క శేఖర్ గౌడ్ చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్ ఏఎంసీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపల్లి భాస్కర్ కొప్పుల గోవిందరావు కూరపాటి కిషోర్ ఎస్కే అబ్దుల్ సర్పంచులు కిలారి మనోహర్ ఆవుల నాగేశ్వరరావు నాయకులు గంగరాజు బందెల నాగార్జున. సూరిబాబు నెల్లూరు కోటేశ్వరరావు యాదయ్య శీను చిరంజీవి షర్టు వెంకటేశ్వర్లు ఆలస్యం బసవయ్య కొల్లి గోవిందరావు పెండ్యాల అప్పారావు కుక్కల వెంకటేశ్వర్లు ఆదినారాయణ పాషా తదితరులు పాల్గొన్నారు

# ప్రాథమిక పాఠశాలలో యూనిఫామ్ పంపిణి చేసిన సర్పంచ్ కిలారు మనోహర్ బాబు




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండల కేంద్రం లో ఉన్న ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సర్పంచ్ మనోహర్ బాబు యూనిఫామ్ పంపిణి చేశారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తరవాత విద్యార్థుల కు ఎన్నో మౌలిక సదుపాయాలు కల్పిస్తుంది, విద్యార్థుల మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని పేదింటి కుటుంబల తలరాతను మార్చేది ఒక్క చదువు ఒక్కటే అని ఆకాంక్షంచారు

ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు,మరియు నరేందర్ రెడ్డి, విఓ లు విద్యార్థులు పాల్గొన్నారు

# ఉచిత కోచింగ్ అర్హత పరీక్ష ఫలితాలు విడుదల



**సికె.న్యూస్.ప్రతినిధి.ఆదిలాబాద్**

అర్హత సాధించిన 400 మంది అభ్యర్థులకు సెప్టెంబర్ 5న సర్టిఫికెట్ వెరిఫికేషన్

ఖుజలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ -- అభ్యర్థులు సంబంధిత ధ్రువపత్రాలతో హాజరు కావాలి

ఫలితాల https://docs.google.com/spreadsheets/d/1ZZ3EQV2YZCj7RlVcEcgd35AXFpc25mu-uyshTHFUHHc/edit?uspRsharing *+Å£”

అభ్యర్థుల వివరాలు లింకులో పొందుపరిచాం -- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్

కానిస్టేబుల్ మరియు ఎస్ఐ ఉద్యోగాల కోసం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణలో పాల్గొనే అభ్యర్థుల కోసం నిర్వహించిన అర్హత పరీక్ష ఫలితాలు విడుదలైనట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.

అర్హత సాధించిన 400 మంది అభ్యర్థుల వివరాలను సంబంధిత లింకులో పొందుపరచడం జరిగిందని తెలిపారు. లింకులో https://docs.google.com/spreadsheets/d/1ZZ3EQV2YZCj7RlVcEcgd35AXFpc25mu-uyshTHFUHHc/edit?uspRsharing

పేర్లు ఉన్న అభ్యర్థులు ఈనెల 5వ తేదీ శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ సెంటర్ (ఖుజ) లో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరు కావాలని సూచించారు.

అభ్యర్థులు తాము దరఖాస్తు చేసుకున్న పోస్టుకు సంబంధించిన అవసరమైన అన్ని సర్టిఫికెట్ల ఒరిజినల్ లేదా జిరాక్స్ కాపీలతో ఖుజలో హాజరు కావాలని తెలిపారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ అనంతరం అర్హత కలిగిన అభ్యర్థుల్లో ఉద్యోగానికి నిర్దేశించిన ఎత్తు మరియు ఇతర అర్హతలు కలిగిన వారిని ఎంపిక చేసి ఉచిత శిక్షణ అందించనున్నట్లు ఎస్పీ తెలిపారు.

ఎంపికైన అభ్యర్థులకు నిష్ణాతులైన అధ్యాపకులచే కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగ నియామక పరీక్షలకు సంబంధించిన వివిధ అంశాల్లో సమగ్ర శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలను సైతం అందిస్తూ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో శిక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు.

నిరుద్యోగ యువత ఈ ఉచిత శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పోలీసు ఉద్యోగాలను సాధించి తమ కలలను సాకారం చేసుకోవాలని ఆకాంక్షించారు.

## నూరు శాతం టీకాల లక్ష్యాన్ని సాధించాలి.

డాక్టర్ ఆల్తాఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆశా డే కార్యక్రమం.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్. అల్తాఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆశా డే కార్యక్రమంకు జిల్లా వాక్సిన్ మేనేజర్ హాజరై ఆశాలు సిబ్బంది అంతా నూరుశాతం టీకా లక్ష్య సాధన సాధించాలని సూచించనైనది. టీకాలపై అవగాహన కల్పించటం జరిగింది. ముఖ్యంగా 12 రకాల ప్రాణాంతక వ్యాధులనుండి చిన్నారుల రక్షణ కొరకు 11 రకాల వాక్సిన్స్, పెద్దలకు (గర్భిణీలు ) టి. డి వాక్సిన్, కౌమార బాలికలకు హెచ్. పి. వి వాక్సిన్ ఇస్తున్నట్లు తెలియచేసారు. సర్ వైఖల్ కాన్సర్ నివారణకు హెచ్. పి. వి వాక్సిన్ ఉపయోగపడుతుంది కావున 14 ఎ నిండిన బాలికల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని మీ సమీపంలోని ఆశాను గాని, ఎ. ఎన్. ఎమ్ ని గాని సంప్రదించాలని సూచించనైనది. తదుపరి వాక్సిన్స్ నిలవ కేంద్రాన్ని, రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేయటమైనది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్. అల్తాఫ్, పి.. డి. ఎమ్. ఓ లు, సూపెర్వైషర్స్ ఇస్మాయేల్, కనకతారా, జ్యోతి, ఎ. ఎన్. ఎమ్ లు, ఆశాలు పాల్గొన్నారు.

# ముదిరాజ్ భవనానికి ఆర్థిక సహాయం అందించిన,

చేగుంట ఉపసర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రఫీ



**సెప్టెంబర్ 01 (సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో ముదిరాజ్ భవనం కమిటీ హాల్ ఆవరణలో మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు, చేగుంట ఉప సర్పంచ్, పేదల పెన్నిధి మహమ్మద్ రఫీ సొంత నిధులతో బోరు వేయించడంతో పాటు మోటర్ను అందించారు, మంగళవారం రోజు బోరు మోటర్ ను ప్రారంభించిన అనంతరం మహమ్మద్ రఫీ మాట్లాడుతూ

వివిధ గ్రామాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు సొంత నిధులతో అనేక అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇబ్రహీంపూర్ గ్రామం ముదిరాజ్ సంఘం సభ్యులు కోరిక మేరకు వారికి బోరు మోటర్ వేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బేగంపేట జగదీశ్వర్ ఉప సర్పంచ్ చౌదరి శ్రీనివాస్ సంఘ సభ్యులు మాజీ సర్పంచ్ నాగభూషణం, కత్తుల రాజు, మల్లేశం, రాములు గడ్డ చంద్రం, గడీల రాజు ,అక్కల మహేష్ ,మల్లేశం నీల నర్సింలు, వార్డు సభ్యులు,భిక్ష పతి వంశీ తదితరులు పాల్గొన్నారు,

## రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదును నిరసిస్తూ మధిరలో కాంగ్రెస్ నాయకుల నిరసన ర్యాలీ




**మధిర సెప్టెంబర్01(సికె న్యూస్)ప్రతినిధి.**
మధిర: కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని నిరసిస్తూ మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయ్‌కుమార, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిరసన ర్యాలీ నిర్వహించారు.
కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి నాయకులు, కార్యకర్తలు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్ర, ఉత్తరాఖండ్ బీజేపీ ప్రభుత్వాల తీరును నిరసిస్తూ నినాదాలు చేశారు.
ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సభా వేదికను కొన్ని హిందూత్వ సంస్థలు శుద్ధీకరణ హోమంతో శుద్ధి చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. దేశ రాజ్యాంగం కల్పించిన లౌకిక, ప్రజాస్వామ్య, సమానత్వ విలువలకు విరుద్ధంగా అంటరానితనం, మనువాద భావజాలాన్ని ప్రోత్సహించే చర్యలను వ్యతిరేకించాల్సిన అవసరం ఉందన్నారు.
ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వం, ఉత్తరాఖండ్ బీజేపీ ప్రభుత్వాన్ని పార్లమెంట్‌లో ప్రశ్నించిన రాహుల్ గాంధీ పై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ప్రజాస్వామ్య హక్కులపై దాడిగా భావిస్తున్నామని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ప్రజా సమస్యలపై, రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రశ్నించే ప్రతిపక్ష నాయకుల గొంతును అణచివేయడానికి ఎఫ్ఐఆర్‌లను ఉపయోగించడం సరికాదని పేర్కొన్నారు. రాహుల్ గాంధీపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.
ఏఐసీసీ, పీసీసీ, డీసీసీ ఆదేశాల మేరకు మధిర మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం నిర్వహించినట్లు నాయకులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మధిర మున్సిపాలిటీ చైర్మన్ సామినేని సుజాత రామనాథంవైస్ చైర్మన్ కోన ధని కుమార, జిల్లా కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మిర్యాల వెంకటరమణ గుప్తా, పులిబండ్ల చిట్టిబాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూరంశెట్టి కిషోర్, పాటిబండ్ల సత్యంబాబు, రంగా శ్రీను, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్‌రెడ్డి రామయ్య కమిటీ చైర్మన్ వంగవీటి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.
అలాగే సర్పంచులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల్లోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.?

## బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడి దుర్మార్గం

- నాగం వర్షిత్ రెడ్డి ఇంటిపై దాడి మరింత హేయమైన చర్య
- కాంగ్రెస్ మొదలుపెట్టింది.. బీజేపీ ముగిస్తుంది: పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి




**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 01** ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలిచే బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి పాల్పడటాన్ని బీజేపీ షాద్‌నగర్ ఇన్‌చార్జ్ పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేకనే కాంగ్రెస్ పార్టీ దాడులు, విధ్వంసాలకు పాల్పడుతోందని ఆయన మండిపడ్డారు. అదేవిధంగా నల్లగొండ జిల్లా బీజేపీ అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి గారి ఇంటిపై దాడికి పాల్పడటం అత్యంత హేయమైన, పిరికిపందల చర్య అని విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. రాజకీయ ప్రత్యర్థుల ఇళ్లపై దాడులు చేయడం ద్వారా కాంగ్రెస్ నాయకులు ఏం సాధించాలనుకుంటున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో రాజకీయంగా విభేదించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, కానీ వ్యక్తుల ఇళ్లపై, పార్టీ కార్యాలయాలపై దాడులు చేయడం ప్రజాస్వామ్య విలువలను అవమానించడమేనన్నారు. "కాంగ్రెస్ మొదలుపెట్టింది.. బీజేపీ ముగిస్తుంది" అని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హెచ్చరించారు. బీజేపీ కార్యకర్తల సహనాన్ని చేతగానితనంగా భావించవద్దని, దాడులకు పాల్పడితే బీజేపీ చట్టబద్ధంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో దీటైన సమాధానం ఇస్తుందని స్పష్టం చేశారు. అధికార మదంతో వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నేతలు వెంటనే తమ వైఖరిని మార్చుకోవాలని, లేదంటే ప్రజాక్షేత్రంలో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై, నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి గారి ఇంటిపై దాడులకు పాల్పడిన వారిని వెంటనే గుర్తించి, పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బీజేపీ కార్యాలయాలు, నాయకులు, కార్యకర్తలపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని, ప్రతి దాడికి ప్రతీకార హింసకు కాకుండా చట్టబద్ధమైన, ప్రజాస్వామ్య పోరాటంతో దీటైన సమాధానం ఉంటుందని స్పష్టం చేశారు

## కాంగ్రెస్ పార్టీ గుండా రాజకీయాలని ఖండిస్తున్నాం కొత్తూరు మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షుడు రణధీర్ గౌడ్



**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 01 :** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలంలోని భారతీయ జనతా పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు అమడపురం రణధీర్ గౌడ్ కొత్తూరు మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు గారి ఆధ్వర్యంలో నిన్న జరిగినటువంటి నాంపల్లి భారతీయ జనతా పార్టీ ఆఫీస్ పైన కాంగ్రెస్ గుండాలు దాడిని ఖండిస్తూ మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది
బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు గృహ నిర్బంధం, నల్గొండ జిల్లా అధ్యక్షుడి ఇంటిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని
రంగారెడ్డి జిల్లా బిజెపి కోశాధికారి అమడాపురం నరసింహ గౌడ్
బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు గారిని నల్గొండ జిల్లాకు వెళ్లకుండా అక్రమంగా గృహ నిర్బంధం చేయడాన్ని తీవ్రంగా,ఖండిస్తున్నామని నల్గొండ జిల్లా బీజేపీ అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి పాల్పడి, ఆయన తల్లిని గాయపరచడం అత్యంత దుర్మార్గమైన, పిరికిపందల చర్య అని ఆయన మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో రాజకీయంగా ఎదుర్కోవాల్సిన ప్రత్యర్థులను దాడులతో అణచివేయాలని చూడటం కాంగ్రెస్ పార్టీ అసహనానికి నిదర్శనమన్నారు. అలాగే నిన్న బీజేపీ రాష్ట్ర కార్యాలయ గేటుకు కాంగ్రెస్ కార్యకర్తలు నల్లరంగు పూయడాన్ని కూడా తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. తెలంగాణలో బీజేపీకి రోజురోజుకూ పెరుగుతున్న ప్రజాదరణను చూసి కాంగ్రెస్ పార్టీ ఓర్వలేక ఇలాంటి అప్రజాస్వామిక చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. బీజేపీ నాయకులను, కార్యకర్తలను భయపెట్టడం కాంగ్రెస్ వల్ల కాదని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు బీజేపీ శ్రేణులు ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తాయని
అమడపురం రణధీర్ గౌడ్ కొత్తూరు మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు స్పష్టం చేశారు. దాడులకు పాల్పడిన వారిపై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, రాజకీయ కక్ష సాధింపులకు స్వస్తి పలకాలని ఆయన డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్రవల్లి నాగరచారి, పిట్టల శేఖర్ గౌడ్ ,శ్రీశైలమప్ప, సందీప్ సింగ్ మరియు ఉపాధ్యక్షులు ఏనుగు విజయభాస్కర్ రెడ్డి ,కార్యదర్శి శివకుమార్ నాయక్ ,ఏనుగు రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ జెండా మళ్లీ ఎగరేయడమే లక్ష్యం




- షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్
- అధిష్ఠానం నిర్ణయమే శిరోధార్యం
- డీసీసీ అధ్యక్షుడి ఎన్నికపై కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల భేటీ
- నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలు సేకరించిన ఏఐసీసీ అబ్జర్వర్
- పార్టీ బలోపేతంపై విస్తృతంగా చర్చ
- సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎంపిక చేయాలి
- ఐక్యంగా పనిచేసి కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాలి
- సమావేశానికి హాజరైన ఏఐసీసీ అబ్జర్వర్, కర్ణాటక ఎమ్మెల్సీ పి.వి. మోహన్

**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 01 :**రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడి ఎన్నిక నేపథ్యంలో షాద్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏఐసీసీ అబ్జర్వర్, కర్ణాటక ఎమ్మెల్సీ పి.వి. మోహన్ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తల అభిప్రాయాలను సేకరించారు.సమావేశంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్, తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్, డీసీసీ మాజీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, అబ్జర్వర్ శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భారత్, కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ కన్వీనర్ పీ. రఘు నాయక్ తదితరులు పాల్గొన్నారు.అలాగే మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీలు, వివిధ విభాగాల నాయకులు, పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో
హాజరయ్యారు.డీసీసీ అధ్యక్షుడి ఎన్నికకు సంబంధించి పార్టీ బలోపేతం, జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టంగా ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన అంశాలపై నాయకులు తమ అభిప్రాయాలను అబ్జర్వర్లకు వివరించారు. కార్యకర్తల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎంపిక చేయాలని వారు కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ పార్టీ బలోపేతమే ప్రతి కార్యకర్త ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని
పిలుపునిచ్చారు. రాబోయే అన్ని ఎన్నికల్లో షాద్‌నగర్ నియోజకవర్గంలో మళ్లీ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ ఐక్యంగా పనిచేయాలని అన్నారు.డీసీసీ అధ్యక్షుడి ఎంపిక విషయంలో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం తీసుకునే నిర్ణయమే శిరోధార్యమని, పార్టీ ప్రయోజనాలు, భవిష్యత్ బలోపేతాన్ని దృష్టిలో ఉంచుకుని అధిష్ఠానం నిర్ణయాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## ఆరు గ్యారంటీలు ఇచ్చి 1000 రోజులు దాటినా హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**రేవంత్ రెడ్డి పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి --- ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ నిరంతర పోరాటం**




**మధిర సెప్టెంబర్ 01(సికె న్యూస్)ప్రతినిధి**
మధిర: ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు ఆరు గ్యారంటీల పేరుతో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, 1000 రోజులు దాటినా ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు విమర్శించారు.
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రజలు విశ్వసించి అధికారాన్ని అప్పగించారని, అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని కమల్ రాజు ఆరోపించారు.
మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం, వృద్ధులు, వితంతువులకు రూ.4,000 పెన్షన్, రైతులు, కౌలు రైతులకు ఇచ్చిన హామీలు, విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, ఇందిరమ్మ ఇళ్ల హామీ వంటి అంశాలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.
"ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం కాదు.. ఇచ్చిన హామీలను అమలు చేయడమే నిజమైన ప్రజా పాలన" అని కమల్ రాజు అన్నారు.
గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్, ఆసరా పెన్షన్లు, కల్యాణ లక్ష్మి, మిషన్ భగీరథ వంటి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేశామని ఆయన గుర్తు చేశారు.

**రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు కార్యాచరణ**

ఆరు గ్యారంటీల అమలు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజల తరఫున ప్రశ్నిస్తూ, రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ పలు పోరాట కార్యక్రమాలకు పిలుపునిచ్చిందని కమల్ రాజు తెలిపారు.
రాష్ట్ర పార్టీ నిర్ణయించిన పోరాట కార్యక్రమాలు, కార్యాచరణను మధిర నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలకు వివరించి, ప్రతి కార్యకర్తను ప్రజా సమస్యలపై పోరాటానికి సిద్ధం చేస్తామని ఆయన అన్నారు.
ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం గ్రామస్థాయి నుంచి ఉద్యమాన్ని బలోపేతం చేయాలని, ప్రతి గ్రామంలో ప్రజలను కలుసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు, వాటి అమలు తీరును ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు ఆయన సూచించారు.
మధిర నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తామని కమల్ రాజు పేర్కొన్నారు.
రైతులు, రైతు కూలీలు, యువత, మహిళలు, వృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అవసరమైతే ప్రజలను కలుపుకొని ప్రజా ఉద్యమాలు, నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు.
రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించిన కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలని, ప్రజా సమస్యలపై చురుకుగా పనిచేస్తూ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని కమల్ రాజు పిలుపునిచ్చారు.
ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల తరఫున ప్రశ్నించే గొంతుకగా బీఆర్ఎస్ నిలుస్తుందని లింగాల కమల్ రాజు తెలిపారు.

## అక్రమ మట్టి మాఫియా ఆగడాలను అరికట్టి ప్రజలు, మూగ జీవుల ప్రాణాలు కాపాడండి... సిపిఎం



**మధిర సెప్టెంబర్ 01(సికె న్యూస్)ప్రతినిధి.**
మధిర లో హద్దు అదుపు లేని ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ ఫారెస్ట్ భూములలో గుట్టలను పిండి చేస్తూ అక్రమ సంపాదనకు పాల్పడుతూ విచ్చలవిడిగా అక్రమ గ్రావెల్ తోలకాలను అరికట్టాలని పశువులు జీవాలు మూగ ప్రాణులతోపాటు మనుషుల ప్రాణాలను కూడా హరించి వేస్తున్న మట్టి మాఫియా ఆగడాలను అరికట్టాలని తాహశీల్దారు కార్యాలయశీ నందు వినతి పత్రాన్ని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు పార్టీ నాయకులతో కలిసి వినతి పత్రాన్ని అందించారు.భట్టి ఇలాకాలో సంబంధిత శాఖల అధికారులు పట్టించుకోకుండా గాలికి వదిలి వేయటంతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు మట్టి మాఫియా చెడ్డపేరు తెస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం, అధికార పార్టీ అండదండలు ఉన్నాయని ధీమా వ్యక్తం చేస్తూ సదరు అక్రమార్కులు ఇష్టానుసారంగా తవ్వేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు పట్టించుకోకుండా ఉండటం వెనుక కారణమేంటని సామాన్య ప్రజలు ప్రశ్నిస్తున్నారు.గతంలో అక్రమ తవ్వకాల గురించి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు నిరసనలు పాదయాత్రలు నిర్వహించి పలుమార్లు స్థానిక తహసిల్దార్,జిల్లా అధికారుల దృష్టికి తీసుకుపోయినా ఎటువంటి చర్యలు చేపట్టకుండా వారికి సహకరిస్తున్నారన్నారు.సంబంధిత శాఖల అధికారులతో తనిఖీ చేయించి చర్యలు చేపట్టలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి భవిష్యత్తు పోరాటాలకు కార్యచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో వృత్తి సంఘం జిల్లా నాయకులు గౌరాజు రాములు,దూదిగం బసవయ్య, షేక్ లాల్ సాహెబ్, కరీం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ముందస్తు సమాచారం



**సికె.న్యూస్.ప్రతినిధి. అదిలాబాద్**
రేపు ఉదయం 11:30 గంటలకు వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, మహానేత స్వర్గీయ డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి వర్ధంతి సందర్భంగా సెప్టెంబర్ 2న ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించబడుతుంది
ఈ కార్యక్రమం రేపు ఉదయం 11:30 గంటలకు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరుగుతుంది.
కావున ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై మహానేత వైఎస్సార్ గారి వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మనవి.
డా. నరేష్ జాదవ్
ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు

# గుక్కెడు నీటి కోసం గోడు..రోడ్డుపై కందనెల్లి తండా వాసుల నిరసన

- బిందెడు నీటి కోసం..రహదారిపై తండా ప్రజల బైఠాయింపు!
- ఖాళీ బిందెలతో రోడ్డెక్కిన మహిళలు, గ్రామస్తులు
- తాగునీటి కోసం కందనెల్లి తండా వాసుల ఆందోళన
- 2 గంటల పాటు స్తంభించిన తాండూరు--సంగారెడ్డి రహదారి
- పైప్‌లైన్ లీకేజీతోనే అంతరాయం.. రెండు రోజుల్లో సమస్య పరిష్కారం: ఎంపీడీవో కే.తిరుమల స్వామి



**సికే న్యూస్ పెద్దేముల్ ప్రతినిధి , సెప్టెంబర్ 1:** ఒకవైపు ఇంట్లో వంట చేసుకోవడానికి నీరు లేదు.. మరోవైపు తాగడానికి గుక్కెడు నీటి కోసం వెతుకులాట..రోజుల తరబడి ఇదే పరిస్థితి కొనసాగడంతో కందనెల్లి తండా వాసుల సహనం నశించింది.తాగునీటి సమస్యను పరిష్కరించాలంటూ మహిళలు, గ్రామస్తులు ఖాళీ బిందెలను చేతబట్టి ఏకంగా ప్రధాన రహదారిపైకి వచ్చారు.అధికారుల దృష్టిని ఆకర్షించేందుకు తాండూరు--సంగారెడ్డి ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన చేపట్టారు.దీంతో సుమారు రెండు గంటల పాటు రాకపోకలు నిలిచిపోయి,వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఎక్కడి వాహనాలు అక్కడే సుమారు 2 గంటల పాటు నిలిచిపోయాయి. దీంతో వాహనదారులు, ప్రయాణికులు, ఉద్యోగులు, విద్యార్థులు తమ గమ్యస్థానాలు చేరడానికి నానా అవస్థలు పడ్డారు.

### పది రోజులుగా నీటి కష్టాలు

కందనెల్లి తండాలో గత పది రోజులుగా తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామంలోని వాటర్ ట్యాంక్ నుంచి నీరు రావడం లేదని, మిషన్ భగీరథ నీటి సరఫరా కూడా సక్రమంగా లేకపోవడంతో తాగునీటి కోసం నానా అవస్థలు పడుతున్నామని తెలిపారు.

ప్రధాన తాగునీటి పైప్‌లైన్ దెబ్బతిన్నప్పటికీ మరమ్మతులు చేపట్టడంలో జాప్యం జరిగిందని గ్రామస్తులు ఆరోపించారు.దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో స్థానికంగా ఉన్న బోర్లు, మోటార్ల వద్దకు వెళ్లి నీటిని తెచ్చుకోవాల్సి వస్తోందని వాపోయారు. చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

### నీటి కోసం నిత్యం పరుగులు

ఇంట్లో తాగునీరు లేకపోవడంతో పాటు వంట చేసుకునేందుకు కూడా నీరు అందుబాటులో లేకపోవడంతో కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని గ్రామస్తులు తెలిపారు.నీటి కోసం ప్రతిరోజూ బోర్ల వద్దకు వెళ్లి గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రామంలో నెలకొన్న సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నించినప్పటికీ తమకు సరైన స్పందన లభించలేదని కొందరు గ్రామస్తులు ఆరోపించారు.సమస్యను పలుమార్లు తెలియజేసినా పరిష్కారం కాలేదని పేర్కొంటూ తక్షణమే తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

### రెండు గంటల పాటు తాండూరు -సంగారెడ్డి రహదారి దిగ్బంధం

తాగునీటి సమస్య పరిష్కారం కోసం కందనెల్లి తండా గ్రామస్తులు ప్రధాన రహదారిపై బైఠాయించడంతో తాండూరు--సంగారెడ్డి మార్గంలో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.ఇరువైపులా వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

### రంగంలోకి దిగిన ఎంపీడీవో కే.తిరుమల స్వామి

ఆందోళన విషయం తెలుసుకున్న పెద్దేముల్ ఎంపీడీవో కే.తిరుమల స్వామి సంఘటనా స్థలానికి చేరుకుని గ్రామస్తులతో మాట్లాడారు.తాగునీటి సమస్యకు గల కారణాలను వివరించారు.ప్రధాన తాగునీటి పైప్‌లైన్‌లో లీకేజీ ఏర్పడటంతో గత రెండు రోజులుగా మరమ్మతు పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేసి రెండు రోజుల్లో తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని ఎంపీడీవో హామీ ఇచ్చారు. అధికారులు ఇచ్చిన హామీతో గ్రామస్తులు ఆందోళన విరమించినట్లు తెలిసింది.అంతకుముందు స్థానిక పోలీసులు నీటి కోసం ధర్నాకు దిగిన కందనెల్లి తండా గ్రామస్థులను సముదాయించడానికి చాలా సేపు ప్రయత్నం చేశారు ఆయన ఫలితం లేకుండా పోయింది.

### ఆందోళన వెనుక దురుద్దేశం ఉందంటున్న సర్పంచ్

మరోవైపు కందనెల్లి తండా సర్పంచ్ రాథోడ్ ఆనంద్ నాయక్ గ్రామస్తుల ఆరోపణలను ఖండించారు. కొంతమంది వ్యక్తులు దురుద్దేశంతో తనపై బురదజల్లేందుకు ఆందోళనకు దిగారని ఆరోపించారు. కేవలం రెండు రోజులుగా పైప్‌లైన్ మరమ్మతుల కారణంగానే తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడిందని తెలిపారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయంగా నీటిని అందించే ఏర్పాట్లు కూడా చేశామని సర్పంచ్ పేర్కొన్నారు. సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్న సమయంలో ప్రధాన రహదారిపైకి వచ్చి ఆందోళన చేయడం వల్ల ప్రజలకు, ప్రయాణికులకు ఇబ్బందులు కలుగుతాయని అన్నారు.

### శాశ్వత పరిష్కారం ఎప్పుడో?

కందనెల్లి తండాలో తాగునీటి సమస్య తాత్కాలికంగా పరిష్కారమైనా.. తరచూ పైప్‌లైన్ సమస్యలు తలెత్తకుండా శాశ్వత చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని తండావాసులు కోరుతున్నారు.పైప్‌లైన్ మరమ్మతులు పూర్తయిన తర్వాత నీటి సరఫరా సక్రమంగా కొనసాగించేలా అధికారులు పర్యవేక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.

తాగునీరు అనేది ప్రతి కుటుంబానికి ప్రాథమిక అవసరమని, దాని కోసం ప్రజలు ప్రధాన రహదారిపైకి వచ్చి ఆందోళన చేయాల్సిన పరిస్థితి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఎంపీడీవో ఇచ్చిన హామీ మేరకు రెండు రోజుల్లో నీటి సరఫరా పునరుద్ధరణ అవుతుందా? లేక సమస్య మళ్లీ పునరావృతమవుతుందా? అన్నది వేచి చూడాల్సిందే.అదే విధంగా కందనెల్లి తండా గ్రామానికి పర్మినెంట్గా ఓ పంచాయతీ కార్యదర్శిని నియమించి గ్రామంలోని ప్రజలకు మౌలిక సదుపాయాల దృష్ట ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మండల అధికారులు చొరవ చూపాలని గ్రామస్తులు అధికారులను వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో కందనెల్లి తండా గ్రామస్తులు,యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఒకే సర్వే నంబర్... ఒకటికి పైగా రిజిస్ట్రేషన్లు!

- హైకోర్టు స్టే ఉన్నా నిర్మాణాలు ఎలా?
- తొర్రూరులో భూ వివాదం... పంచాయతీ అనుమతులపై పలు ప్రశ్నలు
- ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా అధికారుల స్పందన ఎప్పుడు?

**సి కే న్యూస్ :** తొర్రూరు : దినదినాభివృద్ధి చెందుతున్న తొర్రూరు పట్టణంలో భూముల విలువ పెరుగుతున్న కొద్దీ భూ వివాదాలు కూడా పెరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఒకే సర్వే నంబర్‌పై ఒకటికి పైగా రిజిస్ట్రేషన్లు... ఒకే భూమిపై పలువురు హక్కులు కోరుకోవడం... చివరకు వివాదాలు న్యాయస్థానాల వరకు వెళ్లడం...

ఇలాంటి భూ తగాదాలు మహబూబాబాద్ జిల్లా తొర్రూరు ప్రాంతంలో చాలానే ఉన్నాయన్న చర్చ స్థానికంగా జరుగుతోంది.

తాజాగా ఖమ్మం--వరంగల్ జాతీయ రహదారికి ఆనుకుని, తొర్రూరు పట్టణంలోని పాలకేంద్రం సమీపంలో వెలికట్ట గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 167 భూమి వ్యవహారం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

### మండలం నుంచి కలెక్టరేట్ వరకు... చివరకు హైకోర్టుకు!

సర్వే నంబర్ 167లోని భూమిపై ఇరువర్గాల మధ్య వివాదం కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

భూమి తమదంటే తమదంటూ ఇరువర్గాలు హక్కులు కోరుకుంటుండగా... సమస్య పరిష్కారం కోసం మండల స్థాయి నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు వెళ్లినా పరిష్కారం కాలేదని బాధిత వర్గం చెబుతోంది.

దీంతో చివరకు న్యాయస్థానాన్ని ఆశ్రయించి హైకోర్టు నుంచి స్టే ఉత్తర్వులు పొందామని ఒక వర్గం పేర్కొంటోంది.

### కానీ...ఇక్కడే అసలు ప్రశ్న మొదలవుతోంది.

హైకోర్టు స్టే ఉన్నా... నిర్మాణాలు ఎలా?

ఒకవేళ ఈ భూమికి సంబంధించి హైకోర్టు స్టే ఉత్తర్వులు అమల్లో ఉన్నట్లయితే...

అదే భూమిలో కొత్తగా నిర్మాణ పనులు ఎలా ప్రారంభమయ్యాయి?

నిర్మాణానికి అనుమతి ఎవరు ఇచ్చారు?

అనుమతి ఇచ్చే ముందు భూమి వివాదంలో ఉందా లేదా అని పరిశీలించారా?

హైకోర్టు ఉత్తర్వులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారా?

తీసుకెళ్లి ఉంటే అధికారులు ఏం చేశారు?

ప్రస్తుతం ఇవే స్థానిక ప్రజల నుంచి వినిపిస్తున్న సూటి ప్రశ్నలు.

### కొత్త నిర్మాణానికి అనుమతి ఎలా వచ్చింది?

ఇదే సమయంలో గ్రామపంచాయతీ పరిధిలో కొత్త నిర్మాణానికి అనుమతి ఇచ్చిన వ్యవహారంపై కూడా స్థానికంగా అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.

తమకు తెలియకుండానే... ఆదివారం కూడా చూడకుండా... కొత్త నిర్మాణానికి అనుమతి ఎలా ఇచ్చారంటూ స్థానికులు ప్రజావాణిలో అధికారుల సమక్షంలో ఫిర్యాదు చేసినట్లు చెబుతున్నారు.

ఇది సాధారణ ఫిర్యాదు కాదు.

ఒక భూమిపై హక్కు వివాదం ఉంది... విషయం న్యాయస్థానం వరకు వెళ్లింది... స్టే ఉత్తర్వులు ఉన్నాయని ఒక వర్గం చెబుతోంది... అదే సమయంలో నిర్మాణ అనుమతి జారీ అయిందన్న ఆరోపణలు వస్తున్నాయి.

అయితే ఈ మొత్తం వ్యవహారంలో నిబంధనలు పాటించారా లేదా అన్నది అధికారులే స్పష్టం చేయాలి.

### పంచాయతీ అనుమతులపై అనుమానాలు ఎందుకు?

ఇంటి నిర్మాణ అనుమతుల విషయంలో గ్రామపంచాయతీ సిబ్బంది వ్యవహరిస్తున్న తీరుపై కూడా స్థానికులు పలు ఆరోపణలు చేస్తున్నారు.

వార్డు సభ్యుల ప్రమేయం లేకుండా పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ స్థాయిలోనే అనుమతులు మంజూరు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అయితే...

నిర్మాణ అనుమతి ప్రక్రియలో నిబంధనలు పాటించారా?

సంబంధిత పత్రాలు పరిశీలించారా?

భూమి హక్కు వివాదాన్ని ధృవీకరించారా?

కోర్టు ఉత్తర్వులు పరిశీలించారా?

ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది.

### "నన్ను ఎవరూ ఏమీ చేయలేరు" అన్న ప్రచారం నిజమేనా?

ఇక పంచాయతీ కార్యదర్శి వ్యవహారశైలిపై కూడా స్థానికంగా తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి.

తాను జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రాష్ట్ర అధ్యక్షుడినని, "నన్ను ఎవరూ ఏమీ చేయలేరు" అన్నట్టుగా స్థానికంగా ప్రచారం చేసుకుంటున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి.

అయితే...

### ఈ వ్యాఖ్యలు నిజంగా చేశారా?

చేసి ఉంటే ఏ సందర్భంలో చేశారు?

అధికార పదవిలో ఉన్న వ్యక్తి ఇలా వ్యవహరించడం సమంజసమేనా?

అన్నది సంబంధిత అధికారి వివరణ ఇవ్వాల్సిన అంశం.

ఆరోపణలు నిజమైతే చర్యలు తీసుకునే అధికారం జిల్లా అధికారులకు లేదా ఉన్నతాధికారులకు లేదా?

### అధికారులకు స్థానికుల సూటి ప్రశ్న

ప్రజలు సమస్య పరిష్కారం కోసం మండల కార్యాలయానికి వెళ్తారు...

పరిష్కారం కాకపోతే కలెక్టరేట్‌కు వెళ్తారు...

అక్కడా పరిష్కారం కాకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తారు...

మరి కోర్టు వరకు వెళ్లిన వివాదం మళ్లీ పంచాయతీ అనుమతుల వరకు ఎలా వచ్చింది?

ఇదే ఇప్పుడు తొర్రూరు ప్రజలను ఆలోచింపజేస్తున్న ప్రశ్న.

### భూ వివాదాలు... అధికారుల మౌనం......?

తొర్రూరు పట్టణంలో ఇలాంటి భూ వివాదాలు మరిన్ని ఉన్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.









భూముల రిజిస్ట్రేషన్లు...

రెవెన్యూ రికార్డులు...

పంచాయతీ అనుమతులు...

కోర్టు ఉత్తర్వులు...

నిర్మాణాల స్థితిగతులు...

ఇవన్నీ సమగ్రంగా పరిశీలిస్తే అసలు వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

### ఇకనైనా జిల్లా అధికారులు స్పందిస్తారా?

సర్వే నంబర్ 167 వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపిస్తారా?

ఒకే భూమిపై ఒకటికి పైగా రిజిస్ట్రేషన్లు జరిగాయన్న ఆరోపణలపై రికార్డులు పరిశీలిస్తారా?

హైకోర్టు స్టే ఉత్తర్వులు ఉన్నాయన్న అంశాన్ని ధృవీకరిస్తారా?

స్టే ఉన్నట్లయితే దానికి విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నాయా లేదా అన్నది తేల్చుతారా?

నిర్మాణ అనుమతులు నిబంధనల ప్రకారం జారీ అయ్యాయా లేదా విచారణ చేస్తారా?

తప్పు జరిగితే బాధ్యులపై చర్యలు తీసుకుంటారా?

ఇవే ఇప్పుడు తొర్రూరు ప్రజలు జిల్లా అధికారులను అడుగుతున్న ప్రశ్నలు.

భూమి ఎవరిది అన్నది చివరకు చట్టపరమైన ప్రక్రియలో తేలాల్సిన విషయం.

కానీ...

కోర్టు ఉత్తర్వులు ఉన్నాయన్న ఆరోపణల మధ్య నిర్మాణాలు జరుగుతున్నాయా?

వివాదాస్పద భూమికి నిర్మాణ అనుమతులు ఎలా వచ్చాయి?

ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన తర్వాత అధికారులు ఏ చర్యలు తీసుకున్నారు?

అధికారుల అనుమతులకు బాధ్యత ఎవరిది?

ప్రజల ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది.

ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి సర్వే నంబర్ 167 వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి... తప్పెవరిదో, నిబంధనలు ఉల్లంఘించారా లేదా అన్నదాన్ని ప్రజల ముందుకు తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

అధికారుల మౌనం కొనసాగుతుందా...?

లేక సర్వే నంబర్ 167 భూ వివాదానికి ఫుల్‌స్టాప్ పడుతుందా...?వేచి చూడాల్సిందే.....!

# సిద్ధాపూర్ డంపింగ్ యార్డు పిర్యాదుతో కదిలిన జాతీయ ఎస్టీ కమిషన్

- 15 రోజుల్లో వివరణ ఇవ్వాలి అని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కు మరియు జిల్లా కలెక్టర్ కు నోటీసులు.





NATIONAL COMMISSION FOR SCHEDULED TRIBES

NOTICE

**షాద్నగర్ నియోజకవర్గం సీ కే న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 01**

రంగారెడ్డి జిల్లా, కొత్తూరు మండలం సిద్దాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఏకో పార్క్ పేరు మీద డంపింగ్ యార్డు కొరకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కు 86 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయిస్తూ ఈ సంవత్సరం జూలై 2 వ తేదినాడు జీవో 641 నీ తీసుకురావడం జరిగింది . దీనిని వ్యతిరేకిస్తూ సిద్ధాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక జాయింట్ యాక్షన్ కమిటీ (ాణవూ జీూజ) ఏర్పాటు జరిగి ఆందోళనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.. ఇందులో భాగంగా జేఏసీ చైర్మన్ మూడావత్ రాంబాల్ నాయక్ ఆధ్వర్యంలో ఎస్టీ సర్పంచులు నాయకులు కలసి జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జటావత్ హుస్సేన్ నాయక్ ను కలసి పిర్యాదు చేశారు ఈ పిర్యాదుపై స్పందించిన ఎస్టీ కమిషన్ ఆగస్టు 31 తేదీతో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సెక్రటరీ కి మరియు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు నోటీసులు జారీ చేయడం జరిగింది. ఈ ప్రతిని పిర్యాదు దారిదైన జేఏసీ చైర్మన్ మూడావత్ రాంబాల్ నాయక్ కు కోడా అందజేశారు రాంబాల్ నాయక్, పొదుగట్టు తండా, ఎక్లాస్థాన్ పేట్, కేసంపేట్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ వారు 22/08/2026 తేదీన సమర్పించిన ఫిర్యాదు/ప్రాతినిధ్య పత్రం గురించి వారి ప్రాంతంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల ఉత్పత్తి అయ్యే మురుగునీరు మరియు ఇతర కాలుష్య పదార్థాలకు సంబంధించిన విషయం.

.రాంబాల్ నాయక్ గారు 22/08/2026 తేదీన సమర్పించిన పిటిషన్/ఫిర్యాదు/సమాచారం జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్‌కు అందింది. దానికి సంబంధించిన పత్రం ఈ నోటీసుకు జతచేయబడింది.

ఈ విషయంపై విచారణదర్యాప్తు చేయాలని కమిషన్ నిర్ణయించింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 338ూ కింద కమిషన్‌కు కల్పించబడిన అధికారాలను అనుసరించి ఈ నిర్ణయం తీసుకోబడింది.

అందువల్ల, పై ఆరోపణలు/విషయాలకు సంబంధించి మీరు తీసుకున్న చర్యలు మరియు సంబంధిత వాస్తవాలు, సమాచారాన్ని ఈ నోటీసు అందిన తేదీ నుండి 15 రోజుల్లోపు సంతకం చేసిన అధికారికిసమర్పించవలసిందిగా కోరుతున్నాము. దీనిని పోస్టు ద్వారా, స్వయంగా హాజరై లేదా ఇతర ఏదైనా సమాచార మార్గం ద్వారా సమర్పించవచ్చు నిర్దేశించిన గడువులోగా కమిషన్‌కు మీ నుండి సమాధానం అందకపోతే, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 338ూ ప్రకారం కమిషన్‌కు కల్పించబడిన సివిల్ కోర్టు అధికారాలనువినియోగించవచ్చు.అలాగే, మీ హాజరు కోసం సమన్లు (ాబఎఎశీఅం) జారీ చేసి, మీరు లేదా మీ ప్రతినిధి కమిషన్ ముందు వ్యక్తిగతంగా హాజరయ్యేలా ఆదేశించవచ్చు.

ఇది శ్రీ రాంబాల్ నాయక్ ఇచ్చిన ఫిర్యాదుపై జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ విచారణ ప్రారంభించిందని తెలియజేసే అధికారిక నోటీసు.కమిషన్ రంగా రెడ్డి జిల్లా కలెక్టర్ మరియు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలిని, ఫిర్యాదులో పేర్కొన్న అంశాలపై తీసుకున్న చర్యలు ఏమిటో 15 రోజుల్లోపు వివరించాలని కోరింది.15 రోజుల్లో సమాధానం ఇవ్వకపోతే, కమిషన్ సివిల్ కోర్టుకు ఉన్న అధికారాలను ఉపయోగించి సమన్లు జారీ చేసి వ్యక్తిగతంగా లేదా ప్రతినిధి ద్వారా హాజరు కావాలని ఆదేశించవచ్చు.

# మున్సిపల్ కార్మికులకు క్యాజువల్ పండుగ సెలవులు అమలు చేయాలి

తెలంగాణ మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ వనంపల్లి జైపాల్ రెడ్డి



**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 01 :** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం తెలంగాణ మున్సిపల్ స్టాఫ్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు కొత్తూరు మున్సిపల్ కమిషనర్ సాహితీ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ..కమిషనర్ ఆఫ్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సిడిఎంఏ) కమిషనర్ రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో సంవత్సరానికి 15 క్యాజువల్, 8 పండుగ మరియు వారానికి ఒకటి వారాంతపు సెలవు వేతనంతో కూడిన సెలవులు కచ్చితంగా అమలు చేయాలని ఆదేశాలిస్తూ 2026 ఆగస్టు 17 తేదీనాడు సర్క్యులర్ జారీ చేయడం జరిగింది. ఈ యొక్క సర్క్యులర్ ను మున్సిపల్ లోని పని చేస్తున్నటువంటి శానిటేషన్, కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ అని విభాగాలలో కార్మికులకు అమలు చేయాలని కోరడం జరిగింది. కమిషనర్ సాహితీ రెడ్డి మాట్లాడుతూ.. కార్మికులకు సిడిఎంఏ కమిషనర్ ఇచ్చిన సర్క్యులర్ ను తప్పనిసరిగా అమలు చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు టంగుటూరి నరసింహారెడ్డి, మున్సిపల్ సంఘం కొత్తూరు అధ్యక్షులు జంగయ్య, ప్రధాన కార్యదర్శి సంజీవ,రోజా,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఇతర పాఠశాలల టీచర్లతో వాల్యుయేషన్ సరికాదు

- విద్యార్థి అభ్యసన ప్రగతిపై ప్రభావం
- సబ్జెక్టుపై టీచర్‌కు పూర్తి అవగాహన ఉండాలి
- నిర్ణయాన్ని ప్రభుత్వం పునఃసమీక్షించాలి: దొనికెన కుమారస్వామి



సి కే న్యూస్ ,తొర్రూరు,:ఒకటి నుంచి తొమ్మిదో తరగతి వరకు అన్ని సమ్మేటివ్ పరీక్షలు, పదో తరగతి ఎస్ఏ-1 పరీక్షల జవాబు పత్రాలను ఇతర పాఠశాలల ఉపాధ్యాయులతో వాల్యుయేషన్ చేయించాలన్న రాష్ట్ర విద్యాశాఖ నిర్ణయం శాస్త్రీయంగా సరైనది కాదని చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొనికెన కుమారస్వామి అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ...విద్యార్థికి పాఠాలు బోధించే ఉపాధ్యాయుడే పరీక్షకు సంబంధించిన ప్రశ్నలను రూపొందించి, జవాబు పత్రాలను మూల్యాంకనం చేస్తే విద్యార్థి అభ్యసన స్థాయిపై ఉపాధ్యాయుడికి పూర్తి అవగాహన ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థి ఏ అంశంలో వెనుకబడి ఉన్నాడు, ఎక్కడ తప్పులు చేస్తున్నాడు, ఏ పాఠ్యాంశంపై అవగాహన లోపించింది, ఎక్కడ అదనపు శిక్షణ అవసరం, ఎవరికి రెమిడీయల్ క్లాసులు నిర్వహించాలి వంటి విషయాలను గుర్తించడం సాధ్యమవుతుందని తెలిపారు. జవాబు పత్రాలను పరిశీలించిన అనంతరం విద్యార్థుల సామర్థ్యానికి అనుగుణంగా బోధనా పద్ధతిలో మార్పులు, చేర్పులు చేసుకునే అవకాశం సంబంధిత ఉపాధ్యాయుడికి ఉంటుందని కుమారస్వామి వివరించారు. అదే సమయంలో విద్యార్థికి అవసరమైన అదనపు సహకారం అందించేందుకు కూడా వీలుంటుందని చెప్పారు.

### ఉపాధ్యాయులపై పనిభారం

ఇతర పాఠశాలల ఉపాధ్యాయులతో జవాబు పత్రాల మూల్యాంకనం చేయించడం వల్ల విద్యార్థి అభ్యసన లోపాలను గుర్తించే ప్రక్రియలో అనవసరమైన అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విధానం వల్ల ఉపాధ్యాయులపై పనిభారం పెరగడం మినహా విద్యార్థులకు ఆశించిన ప్రయోజనం చేకూరదని అన్నారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థ మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందని కుమారస్వామి పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు మారుతున్న విద్యా విధానాలకు అనుగుణంగా అవసరమైన పరికరాలు, బోధనా సామగ్రి, ఇతర సౌకర్యాలు, తగినంత సిబ్బందిని అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ప్రభుత్వం విద్యకు సంబంధించి ఏ ప్రణాళిక రూపొందించినా, ఎలాంటి నిబంధనలు తీసుకొచ్చినా వాటి అంతిమ లక్ష్యం విద్యార్థులకు మేలు చేకూర్చడమే కావాలని సూచించారు. ఇప్పటికే అనేక సమస్యలతో కొనసాగుతున్న ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలలను కొత్త నిర్ణయాలతో మరింత సమస్యల వలయంలోకి నెట్టవద్దని ఆయన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని పునఃసమీక్షించి, విద్యార్థుల అభ్యసన ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తగిన మార్పులు చేయాలని దొనికెన కుమారస్వామి కోరారు.

## మిర్యాలగూడలో కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలన సంబురాలు

వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచేది ఎమ్మెల్యే బిఎల్ఆర్




నల్గొండ జిల్లా సీకే జిల్లా ప్రతినిధి
మిర్యాలగూడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (రాజీవ్ భవన్) నందు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం 1000 రోజుల ప్రజా పాలన విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కేక్ కట్ చేసి, ప్రజా ప్రభుత్వ 1000 రోజుల పాలన విజయోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ఫలాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు ప్రజా ప్రభుత్వం 1000 రోజుల పాలనలో రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, రాబోయే రోజుల్లో మిర్యాలగూడ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు సమష్టిగా కృషి చేస్తామని బి ఎల్ ఆర్ తెలిపారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## కేటీఆర్ నువ్వు మిర్యాలగూడ ప్రజలకు క్షమాపణ చెప్పి మిర్యాలగూడలో అడుగుపెట్టాలి



### లేదంటే నిన్ను అడ్డుకుంటాం.... టీపీసీసీ రాష్ట్ర నాయకుడు స్కైలాబ్ నాయక్

నల్గొండ జిల్లా సీకే న్యూస్ జిల్లా ప్రతినిధిమాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మిర్యాలగూడ పర్యటనను వేలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలతో అడ్డుకుంటామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దిరావత్ స్కైలాబ్ నాయక్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ శాఖ మంత్రిగా పనిచేసిన కేటీఆర్ మిర్యాలగూడ పట్టణానికి ఏం అభివృద్ధి చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి ఏమిటో చూపించిన తర్వాతే మిర్యాలగూడలో పర్యటించాలని అన్నారు. రాజీవ్‌గాంధీ విగ్రహం దగ్గర మిర్యాలగూడ ప్రజలకు క్షమాపణ చెప్పాలని స్కైలాబ్ నాయక్ డిమాండ్ చేశారు. కేటీఆర్ మిర్యాలగూడకు వస్తే ముందుగా రాజీవ్‌గాంధీ విగ్రహం వద్దకు వెళ్లి సాష్టాంగ నమస్కారం చేసి, రాజీవ్‌గాంధీని అవమానించినందుకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని అన్నారు. అనంతరం ప్రజల ముందుకు రావాలని స్పష్టం చేశారు.

కేటీఆర్ మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో మిర్యాలగూడ అభివృద్ధికి చేసిన పనులపై ప్రజలకు పూర్తి వివరాలు వెల్లడించాలని అన్నారు. కోట్లాది రూపాయల అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న గత ప్రభుత్వం అభివృద్ధి పేరుతో ప్రజలను మభ్యపెట్టిందని విమర్శించారు. దమ్ముంటే కేటీఆర్ బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు.

**కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో కూర్చొని కొడుకును తిప్పుతున్నారు: గుండు నరేందర్**

కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో కూర్చొని తన కుమారుడు కేటీఆర్‌ను రాష్ట్రంలో తిప్పుతున్నారని కాంగ్రెస్ నాయకులు గుండు నరేందర్ విమర్శించారు. దమ్ముంటే కేటీఆర్ బహిరంగ చర్చకు రావాలని సవాల్ చేశారు.

**ఏం ముఖం పెట్టుకొని మిర్యాలగూడకు వస్తున్నారు: బెజ్జం సాయి**

కేటీఆర్ ఏం ముఖం పెట్టుకొని మిర్యాలగూడకు వస్తున్నారని కాంగ్రెస్ నాయకులు బెజ్జం సాయి ప్రశ్నించారు. కేటీఆర్ పర్యటనను వేలాది మందితో అడ్డుకుంటామని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఎంత అభివృద్ధి జరిగిందో, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వెయ్యి రోజుల్లో ఎంత అభివృద్ధి జరిగిందో ప్రజల సమక్షంలో తేల్చుకుందామని అన్నారు.

**కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని ఆరోపణ: చిలుకూరి బాలకృష్ణ**

కాళేశ్వరం ప్రాజెక్టులో లక్షల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ ఆరోపించారు. కాంట్రాక్టులు, కమిషన్ల కోసమే కొందరు నాయకులు పార్టీలు మారారని విమర్శించారు. అన్నం పెట్టిన కాంగ్రెస్ పార్టీని వదిలిపెట్టి కమిషన్ల కోసం బీఆర్ఎస్‌లో చేరారని భాస్కర్‌రావుపై ఆరోపణలు చేశారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు రేగటి రవీందర్‌రెడ్డి, నాగు నాయక్, మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కోడిరెక్క ఇంద్రకుమార్, మొయిజ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిళ్ల శ్రీను, తలకొప్పుల సైదులు, వార్డు కౌన్సిలర్లు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డల భద్రతకు భరోసా ఏదీ?

- శిరీషకు న్యాయం కోసం కదిలిన ఏన్కూరు
- కొవ్వొత్తుల వెలుగులో శిరీషకు నివాళి
- శిరీషకు న్యాయం జరిగే వరకు పోరాటం
- నిందితుడికి కఠిన శిక్ష విధించాలని డిమాండ్




సీకే న్యూస్ ఖమ్మం జిల్లా ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు సెప్టెంబర్ 02 2026: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ఆదివాసీ యువతి శిరీషపై జరిగిన అత్యాచారం, హత్య ఘటనకు నిరసనగా ఏన్కూరు మండల కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. శిరీషకు న్యాయం చేయాలని, ఘటనకు బాధ్యుడైన నిందితుడికి చట్టపరంగా అత్యంత కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేస్తూ నాయకులు, యువత, స్థానికులు ర్యాలీలో పాల్గొన్నారు.

ఏన్కూరు వ్యవసాయ మార్కెట్ నుంచి ప్రారంభమైన కొవ్వొత్తుల ర్యాలీ ప్రధాన రహదారి మీదుగా మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వరకు కొనసాగింది. చేతుల్లో కొవ్వొత్తులు పట్టుకుని శిరీషకు న్యాయం చేయాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. శిరీష చిత్రపటానికి నివాళు లర్పించి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మారుమూల ఆదివాసీ గ్రామానికి చెందిన 21 ఏళ్ల శిరీష కష్టపడి నర్సింగ్ విద్యను పూర్తి చేసి హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తూ కుటుంబానికి అండగా నిలిచిందన్నారు. కుటుంబానికి ఆర్థికంగా తోడుగా ఉన్న యువతి దారుణ హత్యకు గురికావడం తీవ్రంగా కలచివేసిందన్నారు.

మహిళలకు, ముఖ్యంగా గ్రామీణ, ఆదివాసీ ప్రాంతాల నుంచి ఉపాధి కోసం నగరాలకు వచ్చే యువతులకు భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలు, సంస్థలపై ఉందన్నారు. ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసే వసతి గృహాలు,నివాస ప్రాంతాల్లో కనీస భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా అమలు చేయాలని కోరారు.

శిరీష కుటుంబానికి త్వరితగతిన న్యాయం జరిగేలా దర్యాప్తును వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. కేసును త్వరితగతిన విచారించి నిందితుడికి చట్టం అనుమతించే అత్యంత కఠిన శిక్ష విధించాలని కోరారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి తగిన పరిహారం అందించడంతో పాటు కుటుంబంలోని ఒక అర్హుడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.

మహిళల భద్రత విషయంలో ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ప్రైవేట్ ఆసుపత్రులు, హాస్టళ్లు, ఉద్యోగుల వసతి సముదాయాల్లో సీసీ కెమెరాలు, భద్రతా సిబ్బంది, నియంత్రిత ప్రవేశ వ్యవస్థలు, అత్యవసర స్పందన వ్యవస్థలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు.

## గుంటూరు మిర్చి యార్డ్ సందర్శించిన పెబ్బేరు కాంగ్రెస్ నాయకులు



పెబ్బేరు సెప్టెంబర్01 (సి కే న్యూస్)వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో స్టడీ టూర్ కార్యక్రమంలో భాగంగా పాలకవర్గ సభ్యులు ఆంధ్రప్రదేశ్ జిల్లాలోని గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీని సందర్శించారు. అక్కడ మిర్చి యార్డ్ ను పరిశీలించి, రైతులకు లాభసాటిగా పంటల కొనుగోలు విధానం,ఈ-నామ్ ద్వారా వేలం వేసే పద్ధతులను అడిగి తెలుసుకున్నారు.ఈ అధ్యయనం పెబ్బేరు మార్కెట్ అభివృద్ధికి ఉపయోగపడుతుందని మార్కెట్ వైస్ ఛైర్మన్ విజయవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్,మార్కెట్ డైరెక్టర్లు మోతే రాములు,నరసింహనాయుడు,రామన్ గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు యుగంధర్ రెడ్డి,వెంకటేష్ సాగర్, సురేందర్ గౌడ్ బూరమోని రాములు,భాను ప్రకాష్ రెడ్డి,సురేందర్ గౌడ్,రాములు తదితరులు పాల్గొన్నారు

## రాహుల్ గాంధీ పై ఎఫ్ఐఆర్ ను ఉపసంహరించుకోవాలి

- శుద్ధీకరణ పేరుతో ఖర్గేను అవమానించడం హేయమైన చర్య
- రాష్ట్ర మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి
- ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ




సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం రూరల్/ ఏదులాపురం మున్సిపాలిటీ: కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై అక్రమంగా పెట్టిన కేసును వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ..ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ కమిటీల ఆధ్వర్యంలో వరంగల్ క్రాస్ రోడ్ నుంచి మంగళవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ..: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కక్షపూరితంగా ఉత్తరాఖండ్ లోని హల్ద్వానీలో ఎఫ్ఐఆర్ నమోదు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పాల్గొన్న సభా వేదిక ప్రాంతాన్ని "శుద్ధి" చేస్తున్నామనే నెపంతో, దళితుడైన ఆయనను తీవ్రంగా అవమానించిన బీజేపీ నేతలపై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని, దళితులను అవమానించడం వారి అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు.

ఈ నిరసన కార్యక్రమంలో.. ఏదులాపురం మున్సిపాలిటీ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు తోట వీరభద్రం, ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ కిషోర్ నాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, సీనియర్ నాయకులు కళ్లెం వెంకటరెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచ్ లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, డివిజన్ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.